

నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

నిజామాబాద్

కామారెడ్డి

శనివారం 8 నవంబర్ 2025 7 పేజీలు

సూర్య www.suryaa.com 19వ వసంతంలోకి


## పెద్దవాగు బ్రిడ్జి భవితవ్యం

# అగమ్య గోచరం..





### - రోడ్డుపై తేలిన ఇనుప పట్టాలు - తేలిన వెల్ పిల్లర్లు - ప్రమాదకర మలుపులు

**సూర్య మోర్తాడ్**

రెండు జిల్లాలను కలుపుతూ మోర్తాడ్ మండలం గాండ్లపేట్ పెద్దవాగు పై ఆరు దశాబ్దాల క్రితం నిర్మించిన భారీ బ్రిడ్జి భవితవ్యం అగమ్య గోచరం గా తయారవుతోంది. రాష్ట్రంలోని అనేక ప్రాంతాల్లో రోడ్డు నిర్మాణ వైఫల్యాల వల్ల జరుగుతున్న ప్రమాదాలను దృష్టిలో పెట్టుకొని, నివారణ చర్య లు చేపడుతున్న జాతీయ రహదారుల శాఖ పెద్దవాగు బ్రిడ్జిపై దృష్టి సారించడం లేదు. జాతీయ



రహదారుల విస్తరణ కార్యక్రమంలో భాగంగా ఆర్మూర్, జగిత్యాల్ రహదారి నాలుగు లైన్ల రోడ్డుగా ఏర్పాటు కానుంది. నిజామాబాద్, జగిత్యాల్, జిల్లాలను కలుపుతూ చేపడుతున్న ఈ రహదారి విస్తరణ లో భాగంగా గాండ్లపేట్ బ్రిడ్జి ప్రధాన భూమిక పోశించనుంది. భీంగల్, వేల్పూర్, మోర్తాడ్, ఎర్గట్ల మండలాల గుండా ప్రవహించే పెద్దవాగు గోదావరి నదిలో విలీనం అవుతుంది. అతి వెడల్పుగా ఉండే ఈ పెద్ద వాగు పై 1970 లో బ్రిడ్జిని నిర్మించారు. ఆనాటి నుండి ఇప్పటివరకు తనదైన రీతిలో మెరుగైన సేవలను అందిస్తూ వస్తున్న బ్రిడ్జి ప్రస్తుతం శిథిలావస్థకు చేరినట్లు నిపుణులు చెబుతున్నారు. (మిగతా 2లో)

## రైస్ మిల్లును ఆకస్మికంగా తనిఖీ చేసిన కలెక్టర్

### - ధాన్యం బస్తాల అన్ లోడింగ్‌లో జాప్యంపై ఆగ్రహం

**సూర్య నిజామాబాద్ జిల్లా ప్రతినిధి**



జిల్లా కేంద్రానికి సమీపంలో ఖానాపూర్ శివారులో కొనసాగుతున్న ఆర్.కె రైస్ మిల్ ను కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. కొనుగోలు కేంద్రాల నుండి ఎన్ని లారీల లోడ్ల ధాన్యం పంపించారు, వాటిని ఎప్పుడు దిగుమతి చేసుకున్నారు తదితర అంశాలను క్షేత్రస్థాయిలో స్వయంగా పరిశీలన జరిపారు. అంతకుముందు కలెక్టర్ డిచ్పల్లి మండలం రాంపూర్ గ్రామంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సందర్శించారు. ఇప్పటివరకు ఎంతమంది రైతుల నుండి ధాన్యం సేకరించారు, రైస్ మిల్లులకు ఎన్ని లారీల లోడ్ల ధాన్యం వెళ్ళింది అని కేంద్రం నిర్వాహకులను ప్రశ్నించారు. అయితే, దొడ్డు రకం ధాన్యాన్ని రైస్ మిల్లుల వద్ద రోజుల తరబడి దించుకోవడం లేదని, దీంతో ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తోందని కేంద్రం నిర్వాహకులతో పాటు స్థానిక రైతులు కలెక్టర్ దృష్టికి తెచ్చారు. తక్షణమే స్పందించిన కలెక్టర్ ట్రాన్స్పోర్ట్ కాంట్రాక్టర్ కు ఫోన్ చేసి, కొనుగోలు కేంద్రాలకు సరిపడా లారీలను పంపాలని, లేని పక్షంలో కాంట్రాక్ట్ రద్దు చేస్తామని అన్నారు. అక్కడి నుండి కలెక్టర్ నేరుగా ఖానాపూర్ లోని ఆర్.కె రైస్ మిల్ ను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ట్రక్ షీట్లను తెప్పించుకుని ధాన్యం (మిగతా 2లో)

### కుటుంబ కలహాలతో

## భార్య గొంతు కోసిన భర్త..

**సూర్య, నాగిరెడ్డిపేట్**



కుటుంబ కలహాలతో భార్య భర్తల మధ్య గొడవ జరిగి మండలంలోని చీనూర్ గ్రామానికి చెందిన తలారి నారాయణ తన భార్య తలారి రామవ్వను శుక్రవారం కత్తితో గొంతు కోశాడని స్థానిక ఎస్సై భార్గవ్ గౌడ్ తెలిపారు.ఎస్సై తెలిపిన వివరాల ప్రకారం..చీనూర్ గ్రామానికి చెందిన తలారి నారాయణ, తలారి రామవ్వ లు భార్యాభర్తలు , కాగావీరు కుటుంబ కలహాలతో గోడవపడి ఒక సంవత్సరంగా వీరిద్దరు విడిపోయి విడి విడిగా జీవిస్తున్నారు.కాగా రామవ్వ మంగళసూత్రంను తన భర్త నారాయణ అమ్ముకున్నాడని,ఆరు నెల క్రితం పోలీస్ స్టేషన్ ను సంప్రదించగా పోలీసులు సమస్యను పరిష్కరిస్తామని తెలపడంతో అప్పట్లో గోడవ సద్దుమణిగింది. తిరిగి శుక్రవారం రామవ్వ తన తల్లి లచ్చవ్వతో కలిసి పోలీస్ స్టేషన్ కు వచ్చి తన మంగళసూత్రంతోపాటు తన భర్త అరవై వేల రూపాయలు తీసుకున్నాడని తనకు ఇప్పించగలరని పోలీసులను కోరింది. దింతో పోలీసులు భర్త నారాయణతో మాట్లాడి రామవ్వ మంగళ సూత్రంతో పాటు డబ్బులు ఇప్పిస్తామని ఇరువురికి నచ్చచెప్పడంతో గొడవ సద్దుమణిగింది. ఇరువురు కలిసి మండల కేంద్రంలోని గోపాల్ పేట్ కల్లు దుకాణానికి వెళ్లి కల్లు సేవించి తిరిగి వస్తూ పోలీస్ స్టేషన్‌కు ఎందుకు వెళ్లావని భార్యను నారాయణ అడిగి కోపంతో భార్య రామవ్వపై చీనూర్ రోడ్డు పైన కత్తితో దాడి చేసి గొంతును కోశాడని ఎస్సై తెలిపారు. వెంటనే స్థానికులు పోలీసులకు సమాచారం ఇవ్వడంతో సంఘటన స్థలానికి పోలీ సులు చేరుకొని తీవ్రంగా గాయపడిన రామవ్వ ను చికిత్స నిమిత్తం రామవ్వను 108 అంబులెన్సులో ఎల్లారెడ్డి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి నట్లు ఎస్సై

### పోలీస్ శాఖ ఆధ్వర్యంలో

## వందేమాతరం గీతం ఆలావన

**సూర్య నిజామాబాద్ జిల్లా ప్రతినిధి**



నిజామాబాద్ పోలీస్ కమీషనర్ పి.సాయి చైతన్య, ఐ.పి.యస్. ఆధ్వర్యంలో 150 సంవత్సరాల వందేమాతరం గీతం వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ భారతమాత ఫోటోకు పూలమాలలు వేసిన అనంతరం, పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ ఈ పదం మన ప్రతి భారతీయుడి గుండెల్లో దేశభక్తి జ్వాల రగిలించే శక్తిని కలిగి ఉంది. బంకించంద్ర చట్టోపాధ్యాయ రచించిన ఈ గీతం 150 సంవత్సరాలు పూర్తి చేసుకున్న ఈ సందర్భం మనందరికీ గర్వకారణం. ఈ గీతం మన స్వాతంత్ర్యసమరయోధులకు ప్రేరణ గా నిలిచినట్లే, నేటి తరం యువతకు దేశప్రేమ కర్తవ్యనిష్ఠ ఐక్యత అనే విలువలను స్ఫూర్తిగా అందిస్తుంది. ఈ మహోత్సవ సందర్భంగా మన దేశపు తల్లి భూమికి మనమందరం వందనం చేయాలి. “వందేమాతరం ” అని ఆలపించడం కేవలం ఒక గీతం పాడడం కాదు, అది మన తల్లి దేశానికి ఇచ్చే గౌరవ ప్రధమైన ప్రమాణం అని తెలియజేశారు.ఈ సందర్భంగా అదనపు డి.సి.పి (ఎ.ఆర్) శ్రీ రామ చందర్ రావ్ ,ఆఫీస్ సూపరింటెండెంటులు శంకర్, బషీర్, రిజర్వు ఇన్స్పెక్టర్స్ శ్రీనివాస్, తిరుపతి, సి.సి.ఆర్.బి సిబ్బంది, పోలీస్ కంట్రోల్ రూమ్ సిబ్బంది, సెంట్రల్ కాంప్లెంటు సెల్ సిబ్బంది మరియు డి.పి.ఓ సిబ్బంది, హెడ్క్వార్టర్స్ సిబ్బంది, హోమ్ గార్డ్సు సిబ్బంది హాజరుకావడం జరిగింది.



# పెద్దవాగు బ్రిడ్జి భవితవ్యం - అగమ్యగోచరం

(మొదటి పేజీ తరువాయి)

**- రోడ్డుపై తేలిన ఇనుప పట్టాలు**

పురాతన బ్రిడ్జి కావడంతో జాయింట్‌ల మధ్యలో బిగించిన ఇనుప పట్టీలు పలు చోట్ల పైకి లేస్తుండటంతో ప్రమాదాలకు కారణం అవుతుంది. ఒక స్లాబ్ నుండి మరొక స్లాబ్‌కు వాహనం మారుతున్న సమయంలో ఈ పట్టీలు వాహనాలకు దిగువ భాగంలో తగులుతుండటంతో ప్రమాదం జరిగే అవకాశం ఉందని నిపుణులు అంటున్నారు. గతంలో అనేక పర్యాయాలు మరమ్మత్తులు చేసిన అదే పరిస్థితి పునరావృతం అవుతుంది. భారీ వాహనాలే కాకుండా ఆర్టీసీ బస్సులు బ్రిడ్జి పైన పయనిస్తున్న సమయంలో స్లాబ్ లు కుదుపునకు గురి అవుతున్నాయి. బ్రిడ్జికి రెండు వైపులా ఏర్పడ్డ గుంతలకు మరమ్మత్తులు జరిపే నాథుడే లేడు.



**- తేలిన వెల్ పిల్లర్లు**

బ్రిడ్జి క్రింది భాగం వాగులో ఏర్పాటు చేసిన పిల్లర్ల పరిస్థితి కూడ ప్రమాదంగానే కనిపిస్తున్నాయి. భూమిలోపల వుండాల్సిన వెల్ పిల్లర్లు, నిబంధనలకు విరుద్ధంగా జరిగిన ఇసుక రవాణాతో బయటకు కనిపిస్తున్నాయి. వాగు ఉధృతంగా ప్రవహించే సమయంలో ఈ పిల్లర్ల పరిస్థితి పై ఈ ప్రాంత ప్రజలు భయాందోళనకు గురవుతున్నారు. వాగులో వరద ఉధృతి అధికంగా ఉన్న సమయంలో ఈ బ్రిడ్జి పై నుంచి ప్రయాణికులు బిక్కుబిక్కుమని ప్రయాణించాల్సిందే. బ్రిడ్జికి రెండు వైపులా వున్న మట్టి కట్టలు కూడ ఇటీవల భారీ వరద ప్రవాహానికి కోతకు గురయ్యాయి. వాగులోని 'చెక్ డ్యామ్ 'లు కూడ తెగిపోయాయంటే వరద నీరు ఏ మేరకు ప్రవహించిందో స్పష్ట మవుతుంది.

**- పిల్లర్ జాయింట్‌ల పరిస్థితి ఏంటి**

ఇదిలాఉండగా బ్రిడ్జికి పిల్లర్లకు మధ్యలో వున్న జాయింట్‌లు కూడ దెబ్బ తింటున్నాయి. అందువల్లే బ్రిడ్జి కొంతమేరకు ఊగుతుందని, బ్రిడ్జి కింద నిలబడితే పై నుండి వాహనం వెళుతున్నప్పుడు పరిస్థితి స్పష్టంగా గమనించవచ్చునని, నిత్యం బ్రిడ్జిపై నుండి ప్రయాణిస్తున్న వాహనదారులు చెపుతున్నారు.

**- ప్రమాదకర మలుపులు**

బ్రిడ్జికి రెండు వైపులా ఉన్న రోడ్డు మలుపులు కూడ ప్రమాదకరంగా వున్నాయి. రెండు మలుపుల వద్ద గతంలో ఎన్నో ప్రమాదాలు జరిగిన విషయం విధితమే. గతంలో అదుపు తప్పిన వాహనాలు రోడ్ పై నుండి కిందకు దూసుకెళ్లడంతో అధికారులు రైలింగ్ లు ఏర్పాటు చేసిన మార్పు రాలేదు. బ్రిడ్జికి రెండు వైపులా అతిపెద్ద మలుపులు ఉండడంతో ప్రమాదాలు తరచూ జరుగుతున్నాయి. ఇప్పటికి జరిగిన ప్రమాదాల్లో ఎందరో మృత్యువాత పడ్డారు.

**- నిర్లక్ష్యం ఎందుకు**

ఇదిలాఉండగా దాదాపు అరవై సంవత్సరాల పాటు సేవలు అందించిన పెద్దవాగు బ్రిడ్జి మరమ్మత్తుల విషయంలో సంబందిత జాతీయ రహదారుల శాఖ అధికారులు ఎందుకు పట్టించుకోవడం లేదన్నది ఈ ప్రాంత ప్రజలకు సమాధానం లేని ప్రశ్నగా మిగిలిపోయింది. అయితే నిజామాబాద్, జగ్దల్ పూర్, జాతీయ రహదారిని నాలుగు లైన్ల రహదారిగా మారుస్తున్నారు. ఇప్పటికే ఆర్మూర్ వరకు పనులు పూర్తి అయ్యాయి. పెర్కిట్ నుండి జగిత్యాల వరకు తాజాగ కేంద్రం అనుమతులు జారీ చేసింది. త్వరలోనే పనులు ప్రారంభం అవుతాయని అధికారులు చెపుతున్నారు. భూములు కోల్పోతున్న రైతులు కోర్ట్ కు వెళ్లడంతో జాప్యం జరుగుతున్నాట్లు ప్రచారం జరుగుతోంది. ఎలాగు కొత్త రోడ్ నిర్మాణం లో ఈ బ్రిడ్జి కూడ వుందని, అందువల్లే అధికారులు పెద్దవాగు బ్రిడ్జి మరమ్మత్తుల విషయంలో నిర్లక్ష్యం వహిస్తున్నట్లు వినికిడి. ఆ పనులు జరుగడానికి ఇంకా చాలా సమయం పడుతుందని, ప్రమాదాలు జరుగకుండా అధికారులు తాత్కాలిక మరమ్మత్తులు చేయాల్సిన అవసరం ఎంతైనా వుందని వాహనదారులు స్థానికులు అభిప్రాయాలు వ్యక్తం చేస్తున్నారు.

**- ఆర్ అండ్ బిఏఈ వివరణ**

గాండ్ల పెట్ బ్రిడ్జి విషయంలో సంబంధిత ఆర్ అండ్ బి ఏఈ ని వివరణ కోరగా, ఇదివరకే తమకు ఫిర్యాదు వచ్చిందని, ఈ విషయం పై స్వయంగా క్షేత్రస్థాయిలో పరిశీలించి, తొందరలోనే మరమ్మత్తులు చేపట్టి ప్రయాణికులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా చూస్తామని తెలిపారు.

## బోధన్‌లో కిలో గంజాయి స్వాధీనం

**సూర్య బోధన్**



నిజామాబాద్ జిల్లా బోధన్‌లో ఈనెల 6వ తేదీన మధ్యాహ్నం సుమారు 4 గంటల సమయంలో అనుమానాస్పదంగా బిలోలి నుండి బోధన్ వస్తున్న ఆటో టిజి 16 టి 1768 ను మద్రి మైసమ్మ దగ్గర ఎస్ఐ మనోజ్, తమ సిబ్బందితో తనిఖీ చేయగా అందులో ముగ్గురు వ్యక్తులు ఉన్నారు. ఆటో తనిఖీ చేయగా అందులో ఒక కవర్ కలదు. అందులో ఉన్నది గంజాయిగా నిర్ధారణ చేసుకొని, వారిని అదుపులో కి తీసుకోని పంచనామా జరిపి వారి వద్ద నుండి 1 కిలో 270 గ్రాముల గంజాయి సీజ్ చేసుకోని రిమాండ్‌కి తరలించారు.నిందితుల వివరాలు మహారాష్ట్ర బిలోలికి చెందిన గోనేకర్ గణేష్ కాశీనాథ్, బోధన్ బ్రాహ్మణగల్లికి చెందిన గాడే శేఖర్, నిజామాబాద్ కు చెందిన షేక్ అబ్దుల్ ఖ్వైసర్ గా గుర్తించారు.ఈ గంజాయి కేసు పట్టుకోవడంలో సహకరించిన మనోజ్ ఎస్ఐ, కానిస్టేబుల్ రవి, మహేష్, కైసర్, వరుణ్ , సాయికుమార్‌లను సీపీ అభినందించారు.

## కలెక్టర్ ఆదేశాలతో వివిధ వార్డుల్లో పర్యటిస్తున్న మున్సిపల్ కమిషనర్ మహేష్...!

**సూర్య ఎల్లారెడ్డి**



జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ఎల్లారెడ్డి మున్సిపాలిటీ కమిషనర్ మహేష్ మున్సిపల్ అధికారులతో గత మూడు రోజులుగా వివిధ వార్డులు పర్యటిస్తూన్న సందర్భంగా శుక్రవారం స్థానిక గండిమాస నిపేట్ వార్డులో పర్యటించారు ఈ సందర్భంగా వార్డ్ ప్రజలతో మాట్లాడారు ఎవరైతే ఇందిరమ్మ ఇల్లు ప్రొసీడింగ్ వచ్చి ఇల్లు మార్కౌట్ ఇవ్వని వాళ్లకి ఎస్ ఎస్ జి ద్వారా రెండు లక్షల రుణ సదుపాయం గూర్చి వివరించారు వారు ఇందిరమ్మ ఇల్లు కట్టుకునే విధంగా వారికి అవగాహన కల్పించారు ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ మహేష్ కుమార్ , మేనేజర్ వాసంతి వార్డ్ ఆఫీసర్స్ ,బిల్ కలెక్టర్, ఇందిరమ్మ కమిటీ మెంబర్స్ తదితరులు పాల్గొన్నారు

## నగల దొంగలను గుర్తించినట్లేనా ?

**- ముఠాను పట్టుకునేందుకు ముమ్మర ప్రయత్నాలు**

**సూర్య- నవీపేట్**




జిల్లాలో సంచలనంగా మారిన వైష్ణవి సిల్వర్ మర్చంట్ చోరీ కేసులో పోలీసులకు కీలక ఆధారాలు లభించడంతో దొంగలను గుర్తించినట్లేనని విశ్వసనీయ సమాచారం. గత నెల 26 అర్ధరాత్రి పోలీస్ స్టేషన్ కు కూత వేటు దూరంలో వైష్ణవి సిల్వర్ మర్చంట్ లో వేట కొడవళ్ళు, విద్యుత్ కట్టర్ లతో తాళా లతో పాటు షట్టర్ మధ్యలో మనిషి దూరే విధంగా రంధ్రం చేసి సుమారు 11 లక్షల విలువచేసే 6 కిలోల వెండి, 10 గ్రాముల బంగారు ఆభరణాలను దోచుకెళ్లినట్లు బాధితుడి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకున్నారు. ఈ కేసును సవాలుగా తీసుకున్న పోలీసులు పలు కోణాలలో దర్యాప్తు ప్రారంభించగా కీలక ఆధారాలు లభించగా మహారాష్ట్ర కు చెందిన దొంగలుగా అనుమాని స్తున్నారు. పట్టుకునేందుకు ప్రత్యేక బృందాలుగా ఏర్పడి గాలిస్తున్నారు. త్వరలోనే ముఠాను పట్టుకొని కేసును చేదించే అవకాశం ఉంది. గతంలో పలుమార్లు ఈ సిల్వర్ మర్చంట్ లో దొంగతనాలు జరిగిన విషయం తెలిసిందే.

## మద్యం సేవించి వాహనం నడపరాదు

**- సిఐ నరహరి**

**సూర్య కామారెడ్డి టౌన్**



కామారెడ్డి పట్టణంలో మద్యం సేవించి వాహనం నడిపిన టువంటి 30 మందికి ఈరోజు మరోసారి మద్యం సేవించి వాహనం నడపకూడదని పట్టణ సీఐ నరహరి కౌన్సిలింగ్ ఇవ్వడం జరిగింది. ప్రమాదాల నివారణ కోసం వాహనాలు నడిపే ప్రతి ఒక్కరూ నిబంధనల ప్రకారం వాహనాన్ని నడపవలెనని ఎట్టి పరిస్థితుల్లో మద్యం సేవించి వాహనం నడపకూడదని హెచ్చరించడం జరిగింది.

## జిల్లా స్థాయి వాలీబాల్ టోర్నీకి ఏర్పాట్లు శరవేగంగా

**సూర్య బాన్సువాడ రూరల్**



ఉమ్మడి నిజామాబాద్ జిల్లా స్థాయి సీనియర్స్ మహిళలు, పురుషుల వాలీబాల్ టోర్నమెంట్ ఈ నెల 10వ తేదీన నిర్వహిం చేందుకు ఏర్పాట్లు శరవేగంగా జరుగుతున్నాయని మండల విద్యాధికారి (ఎంఈఓ) నాగేశ్వర్ రావు తెలిపారు.కార్యక్రమ ఏర్పా ట్లను పరిశీలించిన సందర్భంగా వ్యాయామ ఉపాధ్యాయు లు ప్రేమ్, సురేందర్, గంగామణి, రవి, సుదర్శను తదితరులుపాల్గొన్నా రు.ఈ సందర్భంగా ఎంఈఓ నాగేశ్వర్ రావు మాట్లాడుతూ యువతి యువకులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని క్రీడాస్ఫూర్తితో పాల్గొనీ వేదికపై ప్రతిభను చాటుకొని గ్రామ స్థాయి నుండి జిల్లా స్థాయికి ఎదిగే అద్భుత అవకాశం అన్నారు. క్రమశిక్షణ, కృషి, అంకిత భావం వెంట ఉన్నంత వరకు విజయాలు వరిస్తాయి అన్నా రు.క్రీడల ద్వారా విద్యార్థు ల్లో జట్టు భావన నాయక త్వ నైపుణ్యాలు, సహకార భావంపెం పొందుతాయనీ పేర్కొన్నారు.

## 150 ఏళ్లు పూర్తి చేసుకున్న వందేమాతర గీతం వేడుకలు

**- ఆదర్శ పాఠశాల ప్రిన్సిపాల్ గాంధీ**

**సూర్య ఎల్లారెడ్డి**



ఎల్లారెడ్డి మోడల్ స్కూల్ లో వందేమాతరం 150 ఏళ్ల వేడుకలు శుక్రవారం నిర్వహించారు. విద్యార్థిని విద్యార్థులు సామూహిక వందేమాతర గేయం ఆలపించారు. అనంతరం ఆదర్శ పాఠశాల ప్రిన్సిపాల్ గాంధీ మాట్లాడుతూ స్వతంత్రోద్యమంలో బంకించంద్ర చటర్జీ రాసిన వందేమాతర గీతం కోట్ల మంది భారతీయుల మదిలో స్ఫూర్తిని నింపిందని ఈ సందర్భంగా ఆయన అన్నారు ఆ మహానుభావుడు రాసిన వందేమాతర గీతానికి నేటితో 150 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా ఉన్నతాధికారుల ఆదేశాలతో ఈ వందేమాతర కార్యక్రమాన్ని నిర్వహించామని తెలిపారు ఈ కార్యక్రమం లో ఉపాధ్యాయనీలు ఉపాధ్యాయులు జహంగీర్, ప్రియదర్శిని, రాజశేఖర్, బలవంతరావు, విద్యారమణ, మధు తో పాటు విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## వందేమాతరం 150 సంవత్సరాల వేడుకలు

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**




వందేమాతరం రచించి 150 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా భారతదేశ వ్యాప్తంగా జరుగుతున్న వేడుకలలో భాగంగా శుక్రవారం రోజున రోటరీ క్లబ్ కామారెడ్డి ఆధ్వర్యంలో స్థానిక వి ఆర్ కే జూనియర్ కళాశాల లో సంబరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు అధ్యాపకులతో పాటు రోటరీ సభ్యులు వందేమాతరంను ఆలపించారు. అదేవిధంగా రోటరీ అసిస్టెంట్ గవర్నర్ డాఃు ఎం. జైపాల్ రెడ్డి మాట్లాడుతూ వందేమాతరం ఆనాడు స్వాతంత్ర ఉద్యమానికి స్ఫూర్తి అనియు, స్వాతంత్రం సాధించడానికి ఎంతో మంది వీరులకు ఏ విధంగా ప్రోత్సహించిందని విద్యార్థులకు గుర్తు చేశారు. కాబట్టి ప్రతి విద్యార్థి ప్రతి, పౌరుడు జాతీయగీతం మరియు జాతీ య గేయాలను బాధ్యతగా గుర్తుంచుకోవాలని తెలియజేశారు. ఈ కార్యక్ర మంలో ఆర్కే సీఈవో మరియు రోటరీ అసిస్టెంట్ గవర్నర్ డా. ఎం. జైపాల్ రెడ్డి, ప్రెసిడెంట్ వై. శంకర్ మరియు సీనియర్ రొటీరియన్స్ ధనంజయ, కాశీనాథం మరియు వి ఆర్ కే ప్రిన్సిపల్ శంకర్, డిన్ నవీన్, అధ్యాపకులు శ్రీవాణి, శ్రీనివాస్ , నరేష్ విద్యార్థులు పాల్గొన్నారు.

## రైస్ మిల్లును ఆకస్మికంగా తనిఖీ చేసిన కలెక్టర్

(మొదటి పేజీ తరువాయి)

అన్ లోడింగ్ సకాలంలో చేస్తున్నారా లేదా అని ఆరా తీశారు. పలు లారీలు రైస్ మిల్ ఆవరణలో ధాన్యం బస్తాల లోడ్లతో నిలిచి ఉండడాన్ని గమనించిన కలెక్టర్, ఎన్ని రోజుల నుండి ధాన్యం దిగుమతి చేసుకోవడం లేదని లారీ డ్రైవర్ లను ప్రశ్నించారు. ఐదారు రోజులుగా దించుకోవడం లేదని వారు తెలుపగా కలెక్టర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎప్పటికప్పుడు ధాన్యం దిగుమతి చేసుకుని, వెంటవెంటనే ట్రక్ షీట్ లు అందించాలని పదేపదే సూచిస్తున్నప్పటికీ ఎందుకు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని రైస్ మిల్ నిర్వాహకులను నిలదీశారు. రోజుల తరబడి ధాన్యం దిగుమతి చేసుకో కుండా మిల్లుల వద్దే వాహనాలను నిలిపి ఉంచితే కొనుగోలు కేంద్రాల వద్ద రైతులు ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందని అన్నారు. ధాన్యం నిల్వలను సకాలంలో దించుకోకపోతే అకాల వర్షాల వల్ల తడిసిపోయే ప్రమాదం ఉంటుందన్నారు. ధాన్యం లోడింగ్, అన్ లోడింగ్ లకు సంబంధించి సమ గ్ర పరిశీలన చేసి, తనకు పూర్తి సమాచారం అందించాలని కలెక్టర్ తన వెంట ఉన్న డీ.ఎస్.ఓ అరవింద్ రెడ్డి, సివిల్ సప్లయిస్ డీ.ఎం శ్రీకాంత్ రెడ్డిలకు సూచించారు. నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరిస్తూ, రైతుల ప్రయోజనాలను దెబ్బతీసే విధంగా వ్యవహరిస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. మిల్లుల వద్ద ధాన్యం నిల్వలను దిగుమతి చేసుకునే విషయంలో నిర్లక్ష్యానికి తావులేకుండా పకడ్బందీ పర్యవేక్షణ జరపాలని అన్నారు.

# 150 వసంతాలు పూర్తి చేసుకున్న వందేమాతరం

## - కలెక్టర్ కార్యాలయంలో గేయాలాపన

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**

వందేమాతరం 150వ వసంతాలు పూర్తి చేసుకున్న సందర్భంగా భారత జాతీయ గీతం "వందేమాతరం" రచయిత శ్రీ బంకిం చంద్ర చటర్జీ ఈ కీర్తి గీతాన్ని రచించిన సందర్భంగా,





భారత ప్రభుత్వం ఆ ఘట్టాన్ని దేశవ్యాప్తంగా ఘనంగా నిర్వహించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన ఆదేశాల మేరకు, జిల్లా వ్యాప్తంగా శుక్రవారం ఉదయం అన్ని ప్రభుత్వ కార్యాలయాలు, సంస్థల్లో సామూహికంగా వందేమాతరం గేయాలాపన కార్యక్రమం నిర్వహించబడింది. ఈ కార్యక్రమం భాగంగా కామారెడ్డి జిల్లా ఇంటిగ్రేటెడ్ డిస్ట్రిక్ట్ ఆఫీస్ కంప్లెక్స్ (IDOC) ప్రాంగణంలో అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) మదన్ మోహన్, డిప్యూటీ కలెక్టర్ రవితేజ, వివిధ శాఖల జిల్లా అధికారులు, సిబ్బంది, ఉద్యోగులు, కలెక్టరేట్ సిబ్బంది పాల్గొని వందేమాతరం గేయాన్ని సమూహంగా ఆలపించారు. ఈ సందర్భంగా అధికారులంతా దేశభక్తి, ఐక్యత, స్ఫూర్తిని ప్రతిబింబించే ఈ గేయం భారత స్వాతంత్ర్య సమరంలో పోషించిన విశిష్ట పాత్రను స్మరించుకున్నారు.

# టీఎన్జీవోస్ సంఘంలో చేరిన కామారెడ్డి జిల్లా పంచాయతీ కార్యదర్శులు

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిది**

గురువారం రోజున టీఎన్జీవోస్ కామారెడ్డి జిల్లా శాఖ అధ్యక్షులు నరాల వెంకట్ రెడ్డి అధ్యక్షతన జరిగినటువంటి కార్యక్రమంలో కామారెడ్డి జిల్లా లోని అన్ని మండలాల పంచాయతీ కార్యదర్శులు గౌరవ టీఎన్జీవో రాష్ట్ర అధ్యక్షుడు మారం జగదీశ్వర్ నాయకత్వం లోనే తమ సమస్యలకు పరిష్కారం అవుతాయని ఇట్టి సమస్యల పరిష్కారానికై టీఎన్జీవో సంఘంలో అందరు పంచాయతీ కార్యదర్శులు ఏకకాలంలో ఒకేసారి టీఎన్జీవో సంఘంలో సభ్యత్వం తీసుకోవడం జరిగినది.. టీఎన్జీవోస్ సంఘం ద్వారా మాత్రమే



పంచాయతీ కార్యదర్శుల యొక్క సమస్యలన్నిటికీ పరిష్కారం దొరుకుతుంది అని భావిస్తున్నామని ఉద్యోగుల సమస్యల పట్ల చిత్తశుద్ధితో హక్కుల సాధన కోసం పోరాడుతున్న టీఎన్జీవోస్ సంఘంలో చేరడం జరిగింది అని అన్నారు. ఇకనుంచి టీఎన్జీవో సంఘంలోనే కొనసాగుతామని పంచాయతీ కార్యదర్శులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో.. టీఎన్జీవో రాష్ట్ర అధ్యక్షుడు మారం జగదీశ్వర్ తో పాటు.తో పాటుజిల్లా టీఎన్జీవో అధ్యక్షులు వెంకట్ రెడ్డి TPSCF రాష్ట్ర అధ్యక్షుడు సందిళ్ళ బలరాం టీఎన్జీవో జిల్లా కార్యదర్శి ముల్క నాగరాజు జిల్లా కోశాధికారి దేవరాజు.. ఉపాధ్యక్షులు శ్రావణ్, లక్ష్మణ్ పోచయ్య మరియు ఈసీ మెంబర్ శ్రీకాంత్.పంచాయతీ సెక్రటరీల సంఘం అధ్యక్షులు కార్యదర్శులు మహేష్ ,ప్రవీణ్ రమేష్ రాజు, రాజేందర్ మరియు తదితరులు పాల్గొన్నారు .

# మహాసభను విజయవంతం చేయండి

## - జిల్లా ప్రధాన కార్యదర్శి గంగాధర్

**సూర్య- నవీపేట్**



జిల్లా కేంద్రంలో ఈనెల 25న నిర్వహించే కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం మహాసభలను విజయవంతం చేయాలని కెవిపిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి కొండ గంగాధర్ శుక్రవారం పత్రిక సమావేశంలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆత్మగౌరవం, సమానత్వం, కుల వివక్ష నిర్మూలన అనే అంశాలపై పోరాడేందుకు 1998 అక్టోబరు 2వ తేదీన కెవిపిఎస్ ఏర్పాటు జరిగి 28 సంవత్సరాల సుదీర్ఘ ఉద్యమ ప్రస్థానంలో ఎన్నో పోరాటాలను విజయవంతంగా నిర్వహించిందని అన్నారు. దళిత, గిరిజనుల కోసం దామాషా ప్రకారం నిధుల కేటాయింపు జరగాలని 2004 నుండి 2013 వరకు సుదీర్ఘ పోరాటాల అనంతరం ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్ చట్టాన్ని, కుల వివక్షను నిర్మూలించేందుకు ఎస్సి కమిషన్ ను ఏర్పాటు చేసేలా చేసిందని అన్నారు. వసతి గృహాల్లో విద్యార్థుల సౌకర్యార్థం వసతుల కల్పన మరియు దళితులకు 200 యూనిట్ల ఉచిత విద్యుత్తు, కులాంతర వివాహాలకు ప్రత్యేక రక్షణ చట్టం మరియు ప్రోత్సాహకాలను కెవిపిఎస్ సాధించిందని గుర్తు చేశారు. అలాగే విడీసీలకు వ్యతిరేకంగా పోరాడుతూ ఎన్నో విజయాలు సాధించిందని అన్నారు. అటువంటి కెవిపిఎస్ బలోపేతా నికి మహాసభలను విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో కెవిపిఎస్ మండల కన్వీనర్ గౌతమ్ పాల్గొన్నారు.

# మండలం లో వందేమాతరం గీతాలపన

**సూర్య వేల్పూర్**



వేల్పూర్ మండలంలోని మహాకవి బంకిం చంద్ర చటర్జీ వందేమాతర గీతాన్ని రచించి 150 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా మండలంలోని అన్ని పంచాయతీ కార్యాలయాల్లో అలాగే గ్రామాల్లో ప్రధాన కూడళ్ల వద్ద వందేమాతర గీతాన్ని ఆలపించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ ప్రతి పౌరుడు లో దేశభక్తి భావాన్ని మరింత పెంపొందించేందుకు భారతదేశ చరిత్రలో వందేమాతర గీతానికి గల ప్రాధాన్యతను చాటి చెప్పేందుకు చేపడుతున్న కార్యక్రమమే వందేమాతరం సామూహిక గీతా పాలన కార్యక్రమం అని అన్నారు .అన్ని ప్రభుత్వ ప్రైవేటు విద్యా సంస్థలను కూడా ఇట్టి కార్యక్రమాలని నిర్వహిం చారు. ఈ కార్యక్రమంలో పోలీస్ శాఖ ఎస్సై సంజీవ్ ఆధ్వర్యంలో అలాగే ఆయా గ్రామాల పంచాయతీ కార్యదర్శులు, ఆయా పాఠశాలల ఉపాధ్యా యులు, ప్రధానోపాధ్యాయులు ,ప్రభుత్వ కార్యాలయాలు, తహసిల్దార్ ఎంపీడీవో వ్యవసాయ అధికారులు పాల్గొన్నారు.

# పెండింగ్ ఫీజు బకాయిలు వచ్చేవరకు ఉద్యమిస్తాం

## - తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం విఫలం

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**



కామారెడ్డి జిల్లా కేంద్రంలో ఐక్య విద్యార్థి సంఘాల కార్యాచరణ కమిటీ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా పెండింగ్లో ఉన్న ఫీజు బకాయాలను విడుదల చేయాలని కోరుతూ నిరసన కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. లక్షలాదిమంది విద్యార్థులకు సంబంధించిన ఫీజుబకాయలు చెల్లించకపోవడంతో తీవ్రమైన ఇబ్బందులకు యాజమాన్యాలు విద్యార్థులు గురవుతున్నారని, రాష్ట్ర చరిత్రలో మొట్టమొదటిసారిగా కళాశాల యాజమాన్యాలు బంద్ ను నిర్వహిస్తున్నాయని,నేటితో నాలుగో రోజుకు చేరుకోవడం జరిగిందని ప్రభుత్వం సానుకూలంగా స్పందించి పెండింగ్ లో ఉన్న పూర్తి బకాయాలను చెల్లించి న్యాయం చేయాలని అన్నారు. పెండింగ్ ఫీజు బకాయలు వచ్చేవరకు విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో నిరంతర ఆందోళన కార్యక్రమాలను నిర్వహిస్తామని కాంగ్రెస్ ప్రభుత్వము విద్యారంగా సమస్యలను పరిష్కరించడంలో పూర్తిగా విఫలం కావడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో టిఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ బాలు,టీజేఎస్ జిల్లా అధ్యక్షులు కుంభాల లక్ష్మణ్ యాదవ్,బీసీ విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షుడు నాగరాజు,బివిఎం రాష్ట్ర కార్యదర్శి విఠల్,ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు ముధాం అరుణ్,బివిఎమ్ పట్టణ ఇన్చార్జి బుల్లెట్,ఎస్ఎఫ్ఐ పట్టణ అధ్యక్షుడు రాహుల్,విద్యార్థిని విద్యార్థులు పాల్గొనడం జరిగింది.

# లేగ దూడ పై వీధి కుక్కల దాడి

**సూర్య రెంజల్**



మండల కేంద్రంలో శుక్రవారం గ్రామానికి చెందిన రైతు సంబంధించిన లేగ దూడ పై వీధి కుక్కలు దాడి చేశాయి. గ్రామంలో వీధి కుక్కలు రోజురోజుకు పెరుగుతూ ఎవరి పై ఏ క్షణంలో ఎటు నుంచి దాడి చేస్తాయని భయంతో ప్రజలు భయాందోళనకు గురవుతున్నారు. గత నాలుగైదు రోజుల క్రిందట కూడా హనుమాన్ ఆలయానికి సంబంధించిన ఆవుకు కూడా కుక్కలు గాయపరచడంతో మృతి చెందింది. చిన్నపిల్లలు, మనుషులు, పశువులు కూడా గ్రామంలో సంచరించాలంటే భయాందోళనకు చెందుతున్నారు. సంబంధిత అధికారులు పట్టించుకోని వీధి కుక్కల దాడులను అరికట్టేందుకు చర్యలు చేపట్టాలని గ్రామస్తులు కోరుతున్నారు.

# శ్రీ శారదా శిశు మందిర్ పాఠశాలలో వందే మాతరం

**సూర్య రాజంపేట**



రాజంపేట శ్రీ శారదా శిశు మందిర్ పాఠశాలలో శుక్రవారం వందే మాతరం గీతం పూర్తి 150 సంవత్సరాలు పూర్తైన సందర్భంగా ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు పండరినాథ్ మాట్లాడుతూ, "వందే మాతరం గీతం దేశభక్తి యొక్క ప్రతీక. దాని రచయిత శ్రీ బంకిమ్ చంద్ర చటర్జీ గారి కృషి భారత జాతీయోద్యమ చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోతుంది" అన్నారు. అనంతరం ఉపాధ్యాయులు, విద్యార్థులు ఏక కంఠంతో వందే మాతరం గీతాన్ని ఆలపించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు ప్రభాకర్, సుస్మిత, స్వప్న, నవ్య, సమీరా, రేణుక, స్నేహిత, సుమలత, సౌజన్య, మానస పాల్గొన్నారు. ఈ వేడుక పాఠశాల ప్రాంగణంలో దేశభక్తి వాతావరణాన్ని నింపింది.

# పల్లెలకు పాకిన నత్తలు ఆందోళనలో రైతులు

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**



ఆఫ్రికన్ నత్తలు తెలంగాణ పల్లెలకు కూడా పాకాయి హైదరాబాద్ మిలిటరీ క్యాంపస్లో దర్శనమిచ్చిన ఆఫ్రికా నత్తలు కామారెడ్డి జిల్లా మాచారెడ్డి మండలంలోని పలు గ్రామాలలో పల్లెలకు కూడా విస్తరించాయి. కామారెడ్డి జిల్లా మాచారెడ్డి మండలంలోని పలు గ్రామాలలోవాటి వల్ల జరిగే నష్టాన్ని మాధ్యమాల ద్వారా తెలుసుకున్న గ్రామీణలు భయాందోళనలు గురవుతు న్నారు. పంటలు పీల్చి పిప్పి చేయడమే కాకుండా వట వృక్షాలు వీటి భారీ నుండి తప్పించుకోవని తెలుసుకున్న రైతులు ఆందోళన వ్యక్తం చేశారు. తాజాగా మాచారెడ్డి మండలంలోని పలు పల్లెల్లలో ఆయా గ్రామాలలో దర్శనమిచ్చాయని ఆయా గ్రామాలలో రైతులు ఆందోళన వ్యక్తం చేశారు. దీనిపై ప్రభుత్వం ఇప్పటికైనా పులి చర్యలు తీసుకోవాలని వారు కోరుతున్నారు.

# ఇందిరమ్మ హౌసింగ్ మార్కౌట్ల పంపిణీ

**సూర్య రాజంపేట**



రాజంపేట మండలంలోని నడిమి తండా, ఎస్.ఎస్. తండా, కొండా పూర్, రాజంపేట గ్రామాల్లో శుక్రవారం ఇందిరమ్మ హౌసింగ్ లబ్ధిదారులకు మార్కౌట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీ ఓ బాలకృష్ణ ప్రధాన అతిథిగా పాల్గొన్నారు. ఇందిరమ్మ కమిటీ సభ్యుడు సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ, లబ్ధిదారులు త్వరగా ఇళ్లు నిర్మిం చుకొని ప్రభుత్వ సంక్షేమాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా లబ్ధిదారులు ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలిపారు.

# సోయా కొనుగోలు కేంద్రం ప్రారంభం

**సూర్య రెంజల్**



రైతులు పండించిన పంటను ప్రభుత్వం ఏర్పాటు చేసినటువంటి సోయా కొనుగోలు కేంద్రాల్లో విక్రయించుకోవాలని సొసైటీ ప్రత్యేక అధికారి అశోక్ కుమార్ సూచించారు. శుక్రవారం రెంజల్ మండలంలోని నీల ప్రాథమిక సహకార సొసైటీ ఆధ్వర్యంలో సోయా కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించా రు. రైతులు పండించినటువంటి సోయ పంటను 12 తేమశాతం ఉండేలా చూసుకొని, ప్రభుత్వం ఏర్పాటు చేసినటువంటి సోయా కొనుగోలు కేంద్రం లో ప్రభుత్వం అందిస్తున్న మద్దతు ధర 5328 రూపాయల విక్రయించుకో వాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం రైతుల సంక్షేమం కోసం కొనుగోలు కేంద్రాల ను ఏర్పాటు చేసి వరి, సోయ పంటలను కొనుగోలు చేయడం జరుగుతుం దని ఆయన తెలిపారు. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమంలో సొసైటీ చైర్మన్ ఇమ్రాన్ బేగ్, కిసాన్ సెల్ జిల్లా ఉపాధ్యక్షుడు ఎమ్ ఎల్ రాజు, సొసైటీ కార్యదర్శి రాందాస్, మాజీ ఉపసర్పంచ్ యోగేష్, కాంగ్రెస్ నాయకులు గంగా కృష్ణ, సాయిలు, సిరాజ్, సొసైటీ సిబ్బంది శంకర్, అర్బాస్, అధికారులు, రైతులు తదితరులు ఉన్నారు.

# వందేమాతరం గేయం 150 వసంతాల ఉత్సవాలు

**సూర్య కామారెడ్డి టౌన్**

జాతీయ గేయం వందేమాతరానికి 150 సంవత్స రాలు పూర్తయిన సందర్భంగా ప్రభుత్వ ఆర్ట్స్ అండ్ సైన్స్ డిగ్రీ కళాశాల, కామారెడ్డిలో శు క్రవారం కళాశాల సాంస్కృతి కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా ఉత్సవాలు నిర్వహించారు. ఉదయం10 గంటలకు కళాశాల ఆవరణలో విద్యార్థులు, అధ్యాపకులు సామూహికంగా వందేమాతర గేయం ఆలపించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ కె. కిష్టయ్య మాట్లాడుతూ భారత దేశ స్వాతంత్ర



ఉద్యమానికి స్ఫూర్తినిచ్చి ఇప్పటికీ జాతీయ గౌరవాన్ని,ఐక్యతను పెంపొందిస్తున్న బంకించంద్ర చటర్జీ రచించిన అద్భుతమైన వందేమాతర గేయం 150 సంవత్సరాలు పూర్తి చేసుకున్నదని, వందేమాతరానికి ఉన్న చారిత్రక,జాతీయ ప్రాము ఖ్యతను వివరించారు. మన ఆత్మవిశ్వాసం , గౌరవం, ఉమ్మడి గుర్తింపును పెంపొందిస్తూ మనందరికీ ఐక్యం చేస్తున్న జాతీయ గీతాన్ని ప్రతి ఒక్కరూ గౌరవించాలని అన్నారు.వందేమాతరం 150వ వార్షికోత్సవం పురస్కరించుకొని విద్యార్థు లు జాతీయ జెండాలు చేతభూని చేసిన150 ఆకారం చూపరులను ఆకట్టుకున్నా యి.ఈ కార్యక్రమంలో వివిధ విభాగాల అధిపతులు, ఆచార్యులు, సహాచార్యులు, ఆఫీసు సిబ్బంది, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## మండలంలో ఘనంగా వందేమాతరం గీతాలాపనలు

**సూర్య రెంజల్**



మండలంలోని తాహసిల్దార్, పోలీస్ స్టేషన్, మండల పరిషత్ కార్యాల యాలతో పాటు ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో వందేమాతరం గీతాలపన కార్యక్రమాలను ఘనంగా నిర్వహించారు. శుక్రవారం వందేమాతరం రచించి 150 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా వందేమాతరం గేయాన్ని పాడి దేశభక్తిని చాటారు. భారతదేశ స్వాతంత్ర ఉద్యమానికి స్ఫూర్తిని ఇచ్చి, జాతీయ గౌరవం, ఐక్యతను పెంచిన గీతం వందేమాతరం అని కొనియాడారు. 1975 నవంబర్ 7న బంకించంద్ర చటర్జీ రచించి దేశ ప్రజలకు అందించారని చెబుతారు. మండల కేంద్రంలోని శంబాజీ నగర్ కాలనీవాసులు వందేమాతరం గీతాలపన చేపట్టారు. ఈ కార్యక్రమ వేడుకలో అధికారులు ,నాయకులు, యువకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## శ్రీ సరస్వతి మాహాక్షేత్రంలో ఘనంగా "కుంకుమ పూజలు"

**సూర్య కామారెడ్డి టౌన్**



కార్తీక మాసంలో ఆలయాల్లో ఘనంగా భక్తులు కుంకుమ పూజ లు నిర్వహించారు, కామారెడ్డి పట్టణంలోని అడ్లూరు ఎల్లిరెడ్డి లో గల శ్రీ సరస్వతి మహా క్షేత్రంలో కార్తీక మాసంలో శుక్రవారం రోజున ఘనంగా భక్తులు అమ్మవారికి కుం కుమ పూజలు నిర్వహించారు ఈ కార్యక్రమంలో ఆలయదాత విఠల్ పటేల్ ,నారాయణరెడ్డి సిద్దాగౌడ్, మహేష్ పూజారులు దత్తురావు, పాండే తదితర భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని ప్రసాదాలు స్వీకరించారు.

## వందేమాతరం సామూహిక గీతాలాపన చేసిన విద్యార్థులు

**సూర్య,బీర్కూర్**



ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఆదేశాల మేరకు వందేమాతరం గీతం 150 ఏళ్ల పూర్తయిన సందర్భంగా జిల్లా పరిషత్ పాఠశాలలో విద్యార్థులు మరియు ఉపాధ్యాయులు వందేమా తరం జాతీయ గేయాన్ని ఆలపించారు. నవంబర్ 7న ప్రతి పాఠశాలలో మరియు ప్రతి ప్రభుత్వ కార్యాలయాలలో వందేమాతరం గేయాన్ని ఆలపించవలసిందిగా ప్రభుత్వ ఆదేశాల ప్రకారం అన్ని కార్యాలయాలలో గీతాన్ని విద్యార్థులతో ఆలపింపచేశామని ఉపాధ్యా యులు, ప్రభుత్వ అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయు లు స్యాకయ్య,శివరాం, సంజీవరెడ్డి, , లక్ష్మి, మల్లీశ్వరి పాల్గొన్నారు.

## విద్యుత్ సరఫరకు అంతరాయం

**సూర్య- నవీపేట్**

నవీపేట్ సెక్షన్ పరిధిలో గల 33/11 కెవి రాంపూర్ విద్యుత్ ఉపకేంద్రం నందు శనివారం మరమ్మత్తుల కారణంగా ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం 01 గంట వరకు, 33/11 కె.వి ఉప కేంద్రాలు జన్నేపల్లి, కమలాపూర్, నిజాంపూర్, నాళేశ్వర్ గ్రామాలలో మధ్యాహ్నం 03 గంటల నుండి సాయంత్రం 06 గంటల వరకు మరమ్మత్తుల కారణంగా విద్యుత్ సరఫరా లో అంతరాయం ఏర్పడుతుందని విద్యుత్ శాఖ అధికారి ఏడీఈ ప్రశాంత్ రెడ్డి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. కావున ఆయా 33/11 కెవి విద్యుత్ ఉప కేంద్రాల పరిధిలో గల వినియోగదారులు సహకరించగలరని సూచించారు.

## "వందే" మాతరం "ఎట్ 150 ఇయర్స్"

**-వందేమాతరం నినాదంతో మారు మోగిన పాఠశాలలు, కళాశాలలు**

**- ప్రభుత్వ కార్యాలయాలు, పట్టణ సర్కిల్స్**

**సూర్య కామారెడ్డి టౌన్**



బ్రిటిష్ ప్రభుత్వాన్ని గడగడలాడించిన స్వరం వందేమాతరం.... వందేమాతరం. " ఆతరం ఈతరం రేపటి తరం" ఏ తరమైన మర్చిపోలేని తరం..... అదే "వందేమాతరం" , బంకించంద్ర చటోపాధ్యా గొంతుక, గేయం , పాడిన స్వరం అదే మన వందేమాతరం ! 150 సంవత్సరాల క్రితం ఒక గొంతుక బయటకు వచ్చి.... వందే మాతరం అంటూ గల్లీ నుండి ఢిల్లీ వరకు గల నెత్తినటువంటి స్వరం అది నేటికి ..150 సంవ త్సరాలు పూర్తయిన సందర్భంలో కామారెడ్డి పట్టణంలో ప్రభుత్వ పాఠశా లలో, కళాశాలలో, ప్రభుత్వ కార్యాలయాల్లో వందేమాతర గీతం 150వ. వార్షికోత్సవం సందర్భంగా ప్రభుత్వ డిగ్రీ కళాశాల, కామారెడ్డి విద్యార్థులు జాతీయ జెండాలతో "150" ఆకృతిలో ఏర్పడి ఘనంగా వందేమాతర 150 సంవత్సరాల వసంతాల ఉత్సవాన్ని దిగ్విజయంగా పూర్తి చేశారు. వందే "మాతరం" వందే "మాతరం".. అంటూ నినదించారు.

## జాతీయ గేయానికి 150

**సూర్య- నవీపేట్**



స్వతంత్ర ఉద్యమంలో కోట్లాది మంది భారతీయులలో స్ఫూర్తి నింపిన వందేమాతరం గేయానికి నేటితో 150 ఏళ్లు పూర్తయిన సందర్భంగా సంవత్సరం పొడవున కార్యక్రమాలు నిర్వహించాలని కేంద్ర ప్రభుత్వం నిర్ణయించింది. అందులో భాగంగా శుక్రవారం మండల కేంద్రంలో గల ప్రాథమిక పాఠశాల దర్యా పూర్ విద్యార్థులతో ర్యాలీ నిర్వహించిన అనంతరం విద్యార్థులు, ఉపాధ్యా యులు, ప్రజాప్రతినిధులు జాతీయ గేయాన్ని ఆలపించారు.ఈ సందర్భంగా జిల్లా భాజపా కార్యదర్శి మైస రాధా మాట్లాడుతూ. ఈ స్మారక కార్యక్రమం నవంబర్ 7, 2025 నుండి నవంబర్ 7, 2026 వరకు దేశవ్యాప్తంగా జరుగుతుందని తెలిపారు. జాతీయ గీతం మన ఆత్మవిశ్వాసాన్ని పెంచుతు ందని అన్నారు. వందేమాతరం గేయాన్ని నవంబర్ 7, 1875న బంకిం చంద్ర ఛటర్జీ రచించారని తెలిపారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు తదితరులు పాల్గొన్నారు.

## ఐదుగురు పేకాట రాయుల్లు అరెస్ట్

**సూర్య బాల్కొండ**

బాల్కొండ శివారులోని భీమన్న గుట్ట వెనుక భాగంలోని ఖాళీ ప్రదేశంలో కొంతమంది వ్యక్తులు డబ్బులతో పేకాట ఆడుతున్నారని విశ్వసనీయ సమాచారం అందుకున్నందున, పేకాట రాయుడు పట్టుకున్నట్లు బాల్కొండ పోలీస్ స్టేషన్ ఎస్సై కే. శైలేందర్ తెలిపారు.పేకాట ఆడుతూ ఐదుగురు వ్యక్తులను పట్టుకొని,వారి వద్ద నుంచి రూ.2,600/- నగదు అలాగే పేకాట పత్తులు స్వాధీనపరచుకున్నారు. అదేవిధంగా,పేకాట స్థలంలో అనుమా నాస్పదంగా నిలిపి ఉంచిన ఐదు బైక్‌లను కూడా స్వాధీనపరచుకున్నట్లు ఎస్సై సూచించారు.ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై కే. శైలేందర్ పేర్కొన్నారు.. ఈ కార్యక్రమంలో బాల్కొండ పోలీస్ సిబ్బందితో ఉన్నారు.

## వేల్పూర్ లో జాతీయ విద్యార్థి దినోత్సవం


**సూర్య వేల్పూర్**



వేల్పూర్ మండల కేంద్రంలోని జాతీయ విద్యార్థి దినోత్సవాన్ని అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ 19 00 సంవత్స రంలో నవంబర్ 7న అంబేద్కర్ సతారా లో రాజావాడ చౌక్ లో ఉన్న ప్రతాప్ సింగ్ ఉన్నత పాఠశాలలో విద్యాబుద్ధులు నేర్చుకున్నారని ఆయన పాఠశాలలో ప్రవేశించిన రోజును జాతీయ విద్యార్థి దినోత్సవం గా జరుపు కోవడం జరుగుతుందని అన్నారు. నేటికి 120 సంవత్సరాలు పూర్తయిందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏ వై ఎస్ మండల అధ్యక్షులు ప్రభాకర్, ప్రధాన కార్యదర్శి జాంబవ చమురు, ఉపాధ్యక్షులు దాస్ ,గౌరవ సలహాదా రులు క్రాంతి, దళిత సంఘాల కార్యవర్గ సభ్యులు రవి, అనంతరావు, దళిత సంఘాలు పాల్గొన్నారు.

## లబ్ధిదారులకు మంజూరైన ఇండ్ల పత్రాల అందజేత

**సూర్య రెంజల్**



కాంగ్రెస్ ప్రభుత్వం అందిస్తున్నటు వంటి ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం చేపట్టుకునే, లబ్ధిదారులకు పట్టాల ను పంపిణీ చేసినట్లు మండల కాంగ్రెస్ అధ్యక్షుడు, మాజీ ఎంపీపీ మొబిన్ ఖాన్ తెలిపారు. మండల ంలోని కందకుర్తి లోని లబ్ధిదారుల కు ప్రభుత్వం మంజూరు చేసినటువంటి 14 ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పట్టాలను అందజేశారు. నిరుపేదల సొంతి ంటి కళ నిర్మాణం ఇందిరమ్మ ఇండ్లతో సాధ్యమవుతుందని, కాంగ్రెస్ ప్రభు త్వం చేపడుతుందని నమ్మకం తో ప్రజలు ప్రభుత్వాన్ని గెలిపించార న్నారు. గత ఉమ్మడి రాష్ట్రంలో కూడా కాంగ్రెస్ ప్రభుత్వ ఆయాంలోనే ఇందిరమ్మ ఇండ్లు నిర్మాణం చేపట్టుకునేం దుకు నిధులు మంజూరు చేసిందని నిరుపేద లైనటువంటి లబ్ధిదారులు కాంగ్రెస్ ప్రభుత్వం పట్ల హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీ డీవో కమలాకర్, ఎంపిఒ రఫీ అహ్మద్, పంచా యతీ కార్యదర్శి నాగరాజు, మాజీ సర్పంచులు కలీంబేగ్, జావిద్, గయా సోద్దీన్,గ్రామ నాయకులు పుర్సన్, సిరాజ్, మొబిన్, రాము, దేవేందర్, లబ్ధిదారులు, గ్రామస్తులు తదితరులు ఉన్నారు.

## పూర్వ తోటి విద్యార్థుల ఆర్థిక సహాయం

**సూర్య వేల్పూర్**



వేల్పూర్ మండల కేంద్రంలోని బ్రె యిన్ స్ట్రోక్ తో మరణించిన బండా రి అశోక్ అనే వ్యక్తి కుటుంబానికి అశోక్ తో పాటు 1994 95 సంవత్సరకాలంలో చదువుకున్న స్నేహితులు 70 వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అశోక్ కుటుంబానికి అందించారు. ఈ కార్యక్రమంలో అశోక్ స్నేహితులు రవి ,సుంకరి కృష్ణ, యాళ్ల రమేష్, జనార్దన్, ఆనంద్, బోజన్న, శ్రీనివాస్ ,తదితరులు ఉన్నారు.

## ఉపాధ్యాయురాలికి సన్మానం

**సూర్య వేల్పూర్**




అమీనాపూర్ గ్రామంలోని ఉచ్చతర ప్రాథమిక పాఠశాలలో స్కూల్ అసిస్టె ంట్ గా పని చేసిన సరస్వతి అనే ఉపాధ్యాయురాలని పదవి విరమణ చేసిన సందర్భంగా పిఆర్టియు మండల శాఖ తరపున ఘనంగా సన్మానిం చారు . ఈ సన్మాన కార్యక్రమంలో అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు బోడ దేవానందం ,సీవీ నరసింహారావు ఆధ్వర్యంలో నిర్వహించి ఆమెకు పూల మాలవేసి శాలువతో సన్మానించి ఆమె సేవలను కొనియాడారు.ఈ సంద ర్భంగా వారు మాట్లాడుతూ 42 సంవత్సరాల ఉద్యోగ ప్రస్థానంలో వారు ఎంతో వృత్తినిబద్ధతో ఎంతోమంది విద్యార్థులను ఉన్నత స్థాయిలోకి తీసుకె ళ్లిన ఘనత ఆమెకు దక్కిందని అన్నారు పాఠశాలలో సీనియర్ ఉపాధ్యాయు రాలినిగా పనిచేసిన ఆమె పదవి విరమణ చేయడం తీరని లోటు అని అయినప్పటికీ వృత్తి రీత్యా తప్పదని అన్నారు .ఈ కార్యక్రమంలో రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు అంబుజా రాణి, విజయ్ కుమార్, రాష్ట్ర ఉపాధ్యక్షు లు రవిందర్ సురేష్, మండల కార్యదర్శి అంజలి ,రిటైర్డ్ ప్రధానోపాధ్యా యులు రాఘవేందర్, పిఆర్టియు జిల్లా మాజీ ప్రధాన కార్యదర్శి పెంట జలంధర్, జిల్లా మాజీ అధ్యక్షులు తుమ్మల లక్ష్మణ్ పటేల్ ఉన్నారు.

# ఎంపీ సురేష్‌కుమార్ షెట్కార్‌ను కలిసిన శ్రావణి దేవేందర్‌రెడ్డి

**సూర్య బాన్సువాడరూరల్**

జహీరాబాద్ పార్లమెంట్ సభ్యులు సురేష్‌కుమార్ షెట్కార్ ని శుక్రవారం బంజారాహిల్స్‌లోని ఆయన నివాసంలో బాన్సువాడ మండలం బోర్లం గ్రామ మాజీ ఎంపీటీసీ సభ్యురాలు శ్రీమతి శ్రావణి దేవేందర్‌రెడ్డి మర్యాద పూర్వకంగా కలిసి ఘనంగా శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా శ్రావణి దేవేందర్‌రెడ్డి కుమారుడు మాస్టర్ నిశాంత్ రెడ్డి, ఎన్ఐఎంహెచ్ (%చీ×వీఎ%) సంస్థలో సిఎస్సి కోర్సులో ప్రథమ స్థానం సాధించగా,ఆ సంస్థ తరఫున మొదటి బహుమతిగా ల్యాప్ టాప్‌ను ఎంపీ సురేష్ కుమార్ షెట్కార్ చేతుల మీదుగా అంద జేశారు.



ఎంపీ,నిశాంత్ రెడ్డి విద్యారం గంలో సాధించిన అద్భుత ప్రతిభను కొనియాడు తూ శాలువాతో సన్మానించి అభి నందనలు తెలిపారు. బోర్లం గ్రామ అభివృద్ధికి సంబంధించినపలు అంశాలపై చర్చించి,గ్రామంలోని సమస్యలను త్వరలోనే పరిష్క రించేందుకు హామీ ఇచ్చారు.బోర్లం గ్రామ అభివృద్ధి కార్యక్రమాలకు తాను ఎల్లప్పుడూ సహకారం అందిస్తానని ఎంపీ తెలిపారు. కార్యక్రమంలో అంబేద్కర్ సంఘం అధ్యక్షుడు కమ్మరి నర్సింలు, సెక్రటరీ ఎర్రోళ్ల సాయిలు, వైస్ ప్రెసిడెంట్ పోతరాజు లింగం, మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పట్లోళ్ల దేవేందర్ రెడ్డి, గుజ్జరి గంగారం, దొంతుల గంగారం, సొసైటీ మాజీ డైరెక్టర్ గడ్డి సాయిలు, మన్నే విజయ్ కుమార్, మన్నే గంగారం, నల్లోల సాయికుమార్, బేగరి సాయిలు, మాజీ కమిటీ అధ్యక్షుడు దడిగే హైమద్, మాజీ సెక్రటరీ సయ్యద్ మంజూర్ తదితరులు పాల్గొన్నారు.

## ఆయిల్ పామ్ సాగు విస్తీర్ణం పై ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలకు జరిగిన అవగాహన సదస్సు


**సూర్య నిజామాబాద్ జిల్లా ప్రతినిధి**




నిజామాబాద్ జిల్లాలో ఉద్యాన శాఖ ఆధ్వర్యం లో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలకు ఆయిల్ పామ్ సాగు పై అవగాహన సదస్సు నిర్వహించడం జరిగినది. అందులో భాగంగా జిల్లా ఉద్యాన అధికారి శ్రీనివాస్ మాట్లాడుతూ ఆయిల్ పామ్ సాగు విస్తీర్ణం పై ప్రభుత్వం ఇచ్చే భరోసాల గురించి మరియు సబ్సిడీల గురించి వ్యవసాయ సంఘం సెక్రెటరీస్ తో మాట్లాడారు. నిజామాబాద్ జిల్లాలో ఇప్పటికే Preunique కంపెనీ వారు 650 టన్నుల ఆయిల్ పామ్ గెలలను కొనుగోలు చేసి 80 లక్షల రూపాయలను రైతులకు జమ చేయడం జరిగిందని తెలిపారు. ఆయిల్ పామ్ లో ఉండే లాభాలను, కొనుగోలు పద్ధతిని, buy-back అగ్రిమెంట్ విధానాన్ని గురించి తెలిపారు.ఈ సదస్సుకు విచ్చేసినవారు జిల్లా ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం అధ్యక్షులు శ్రీనివాస్ , జిల్లా వ్యవసాయ శాఖ అధ్యక్షులు గోవింద్ ఉద్యాన అధికారులు మరియు Preunique కంపెనీ స్టాఫ్ హాజరయ్యారు.

## పెళ్లికి హాజరైన మాజీ మున్సిపల్ చైర్మన్

**సూర్య ఎల్లారెడ్డి**



ఎల్లారెడ్డి అగ్నిమాపక శాఖ అధికారి పాండ్రే వినోద్ కుమార్ రాజ్యలక్ష్మి దంపతుల కుమారుడైన పాండ్రే వంశీ, సాయి కృప వివాహ వేడుకలు శుక్రవారం కరీంనగర్ జిల్లా రేకుర్తి లో వున్న రాజశ్రీ కన్వెన్షన్ హాల్ లో ఘనంగా జరిగాయి ఈ వివాహ వేడుకల్లో ఎల్లారెడ్డి మున్సిపల్ మాజీ చైర్మన్ పద్మ శ్రీకాంత్, తో పాటు ఎల్లారెడ్డి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కురుమ సాయిబాబా ,తో పాటు ఎల్లారెడ్డి కి చెందిన పలు పార్టీలకు చెందిన నాయకులు , వ్యాపారవేత్తలు, ఎల్లారెడ్డి జర్నలిస్టులు, రాజ్ కుమార్, సిద్దు గౌడ్, కొండం గారి రాములు, తో పాటు పలువురు పెద్దలు పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించి, వారికి సుఖసంతోషాలతో కూడిన దాంపత్య జీవితం కలగాలని ఆకాంక్షించారు.

## ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంలో వేగం పెంచాలి

**సూర్య,లింగంపేట్**



ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాల్లో వేగం పెంచాలని ఎంపీఓ మలహరి లబ్ధిదారులకు సూచించారు. అయన శుక్రవారం లింగంపేట్ మండలం లోని ముస్తాపూర్, లింగంపల్లి ఖుర్దు గ్రామాలను హౌసింగ్ ఏఈ సృజన్ కుమార్ తో కలిసి సందర్శించి ఇందిరమ్మ ఇండ్లను పరిశీలించారు. ఇందిరమ్మ ఇండ్లను త్వరితగతిన నిర్మించుకుంటే మీ అకౌంట్లో స్టేజీల ప్రకారం డబ్బులు త్వరగా పడతాయన్నారు.గ్రామంలో త్రాగునీటి సరఫరా పైపులు లీకేజీ కావడంతో మరమ్మతులు దగ్గరుండి చేయించారు.వీరి వెంట సంబంధిత కార్యదర్శులు, ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు ఉన్నారు.

## ఘనంగా ఎల్లారెడ్డిలో 150 ఏళ్ల వందేమాతరం వేడుకలు

- కోట్ల మంది భారతీయుల్లో స్ఫూర్తి నింపిన వందేమాతర గీతం
- ఆర్డిఓ పార్థసింహారెడ్డి

**సూర్య ఎల్లారెడ్డి**



స్వాతంత్ర్య ఉద్యమంలో బంకించంద్ర చటర్జీ రాసిన వందేమాతర గీతం 150 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా శుక్రవారం స్థానిక ఆర్డిఓ కార్యాలయం ఆవరణలో జరిగిన వేడుకల్లో ఆర్డిఓ పార్థసింహారెడ్డి ఆధ్వర్యంలో వందేమాతర గీతాన్ని సామూహికంగా ఆలపించారు అనంతరం ఆర్డిఓ పార్థసింహారెడ్డి మాట్లాడుతూ కోట్ల మంది భారతీయుల్లో స్ఫూర్తి నింపిన 'వందేమాతరం' గేయానికి శుక్రవారంతో 150 ఏళ్లు పూర్తి అవ్వడంతో ఆనందం వ్యక్తం చేశారు ఆర్డీవో పార్థసింహారెడ్డి జాతీయ పతాకం ను ఆవిష్కరించి సామూహిక వందేమాతరం ఆలపించారు. సామూహిక వందే మాతరం ఆలపించాలని సీఎస్ కె.రామకృష్ణారావు గురువారం ఉత్తర్వులు జారీ చేయ్యడం తో. ఈ మేరకు అన్ని ప్రభుత్వ కార్యాలయాలు, విద్యాసం స్థలు, స్థానిక సంస్థలు, అనుబంధ, గుర్తింపు సంస్థలన్నింటిలోనూ సామూ హికంగా వందేమాతరాన్ని ఆలపించారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన టిపిసిసి జనరల్ సెక్రెటరీ గడ్డం చంద్రశేఖర్ రెడ్డి

**సూర్య కామారెడ్డి టౌన్**



పట్టణంలోని శుభం గార్డెన్ లో జరిగినటువంటి మాడుగుల లక్ష్మి రాజం కుమార్తె హారిక యాదవ్ ం వినయ్ కుమార్ యాదవ్ వివాహానికి విచ్చేసి నూతన వధూవరులను అక్షింతలు వేసి ఆశీర్వదించి, నూతన వధూవరులకు శుభాకా ంక్షలు తెలియజేశారు, ఈ కార్యక్రమంలో గడ్డం చంద్రశేఖర్ రెడ్డి తో పాటు పంపరి శ్రీనివాస్ , చాట్లవంశీ, జూలూరు సుధాకర్ , శ్రీనివాస్ రెడ్డి ,భూపతి , గంగాధర్, రాములు ,రవి ,రాజేశ్వర్ రెడ్డి పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇండ్లపై ఫోకస్ పెట్టాలి

**సూర్య,లింగంపేట్**



ఇందిరమ్మ ఇండ్లు మంజూరైన లబ్ధిదారులు ఇండ్లు కట్టుకునేలా అవగాహన కల్పించాలని ఎంపీడీవో నరేష్ పంచాయతీ కార్యదర్శులకు సూచించారు. ఆయన శుక్రవారం లింగంపేట్ మండల పరిషత్ కార్యాలయంలో ఏర్పాటుచేసిన సమావేశంలో మాట్లాడారు ఇందిరమ్మ ఇండ్లపై ఫోకస్ పెట్టి మంజూరైన ఇండ్లు కట్టుకొని లబ్ధిదారుల ఇంటింటికి వెళ్లి ఇండ్లు కట్టుకునేలా అవేర్నెస్ కల్పించాలని అన్నారు.సింగూర్ డ్యాంలో నీళ్లు ఖాళీ చేసి మరమ్మతు పను లు చేపట్టనున్నారని అందుకు మిషన్ భగీరథ నీరు రాకపోవచ్చని గ్రామపం చాయతీకి సంబంధించి బోర్లను రిపేర్లు చేయించుకుని ట్యాంకులకు నీరు ఎక్కించేందుకు సిద్ధం కావాలన్నారు. గ్రామాల్లో పేరుకుపోయిన ఇంటి పన్ను వసూలు 100 శాతం చేపట్టాలని తెలిపారు. పారిశుద్ధ్య పనులను ఎప్పటికప్పుడు శుభ్రం చేయించాలన్నారు.ఈ కార్యక్రమంలో ఎంపీఓ మలహరి,ఆర్డబ్ల్యూఎస్ ఏఈ రజనీకాంత్, వివిధ గ్రామాల పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయిలో మొదటి బహుమతి

- జాతీయ స్థాయికి ఎంపిక

**సూర్య- నవీపేట్**




విద్యాశాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన కళా ఉత్సవం 2025 లో ఇన్స్ట్రుమెంటల్ మ్యూజిక్ విభాగం లో మండల కేంద్రంలో గల లిటిల్ ఫ్లవర్ హై స్కూల్ కు చెందిన 9వ తరగతి విద్యార్థి వజ్రాంశ్ రాష్ట్రంలో మొదటి బహుమతి అందుకున్నాడు. హైదరాబాదులో జరిగిన రాష్ట్ర స్థాయి పోటీలో వీణ వాయి ద్యంలో మొదటి బహుమతి పొందిన వజ్రాంశ్ జాతీయ స్థాయి పోటీకి ఎన్నికయ్యారని పాఠశాల కరస్పాండెంట్ హన్మాండ్లు తెలిపారు. సెప్టెంబర్ నెలలో జరిగిన జిల్లా స్థాయి లో ప్రథమ బహుమతి గెలిచి రాష్ట్ర స్థాయికి ఎన్నికై హైదరాబాద్ లో నిర్వహించిన రాష్ట్ర స్థాయి పోటీలో ప్రథమ బహుమతి గెలుచుకోవడం అభినందనీయమని, జాతీయ స్థాయిలో ప్రథమ స్థానంలో నిలవాలని విద్యార్థిని అభినందించారు. ఈ సందర్భంగా విద్యార్థి లో దాగి ఉన్న ప్రతిభను గుర్తించి వీణా వాయిద్యంలో శిక్షణను ఇప్పించిన తల్లిదండ్రులను అభినందించారు.

## 69 వ స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ అండర్ 17 రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలకు చౌట్పల్లి విద్యార్థి ఎంపిక

**సూర్య కమ్మర్ పల్లి**



కమ్మర్ పల్లి మండలం చౌటుపల్లి ఉన్నత పాఠశాలకు చెందిన జాన్ పాల్ నాయక్ అనే విద్యార్థి అండర్ 17 జూనియర్ రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలకు ఎంపికైనట్లు పాఠశాల పిడి కల్లెడ నగేష్ తెలిపారు. మంగళవారం ముప్కాల్ లో జరిగిన జిల్లా స్థాయి టోర్నమెంట్లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచి జిల్లా స్థాయికి ఎంపికై బుధవారం రోజు ఉమ్మడి జిల్లా స్థాయిలో జరిగిన టోర్నమెంట్లో మంచి ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయికి ఎంపిక కావడం జరిగింది.69 వ జూనియర్ రాష్ట్ర స్థాయి కబడ్డీ పోటీలు ఈనెల 8 నుండి 10 వరకు భద్రాచలం కొత్తగూడెంలో జరిగే రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలలో పాల్గొంటాడు. రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైన జాన్ పాల్ నాయక్ ను పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎంఈఓ ఆంధ్రయ్య పోటీలలో మంచి ప్రతిభ కనబరచి జాతీయ స్థాయి జట్టుకు ఎంపిక కావాలని సూచించారు. ఎంపిక అయిన విద్యార్థిని పాఠశాల ఉపాధ్యాయులు అభినందించారు.

## ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలను పరిశీలించిన ఎంపీడీవో శ్రీనిధి

**సూర్య,బీర్కూర్**



బీర్కూర్ మండల కేంద్రములోని తిమ్మాపూర్, వీరపూర్ గ్రామాల లోని ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలను ఎంపీడీవో శ్రీనిధి పరిశీలించారు. మంజూరైనటువంటి లబ్ధిదారులు ఇళ్ల నిర్మాణాలను త్వరగా పూర్తి చేసుకోవాలని లబ్ధిదారులతో సమావేశం ఏర్పాటు చేసి అవగాహన కల్పిం చారు. మంజూరు అయ్యి కట్టని లబ్ధిదారులతో వారి సమస్యలను తెలుసు కొని తగు సూచనలను అందజేశారు. ఆమె వెంట సూపరిండెంట్ భాను ప్రకాష్, పంచాయతీ కార్యదర్శులు దివ్య నవీన్ ఉన్నారు.

## స్కూల్ బస్సును ఢీకొట్టిన వ్యక్తికి జైలు శిక్ష

**సూర్య మాక్లూర్**



మద్యం మత్తులో ఆగి ఉన్న స్కూల్ బస్సును ఢీకొట్టిన వ్యక్తికి జైలు శిక్ష పడిన ఘటన చోటుచేసుకుంది. మాక్లూర్ ఎస్ఐ రాజశేఖర్ కథనం ప్రకారం మండలంలోని కొత్తపల్లి గ్రామంలో ఆగి ఉన్న స్కూల్ బస్సును మద్యం మత్తులో ఉన్న లారీ డ్రైవర్ ఢీకొట్టిన ఘటనలో నిజామాబాద్ సెకండ్ క్లాస్ మేజిస్ట్రేట్ నూర్జహాన్ బేగం 30 రోజులు జైలు శిక్ష విధించినట్లు ఎస్ఐ తెలిపారు. మద్యం సేవించి వాహనాలు నడిపితే కఠిన చర్యలు ఉంటాయని ఎస్ఐ రాజశేఖర్ అన్నారు.

# దేశభక్తిని రగిలించే ఉద్యమ నినాదం వందేమాతరం

**- జిల్లా ఎస్పీ రాజేష్ చంద్ర**

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**

కామారెడ్డి జిల్లా పోలీసులు “వందే మాతరం” 150వ వార్షికోత్సవ వేడుకలు శుక్రవారం రోజున ఘనంగా నిర్వహించారు. వందే మాతరం గీతం భారతీయుల హృదయాల్లో దేశభక్తి రగిలించిన ఉద్యమ నినాదం అని జిల్లా ఎస్పీ అన్నారు. భారత జాతి బానిసత్వ విముక్తి మరియు ప్రజల చైతన్యానికి స్ఫూర్తిదాయకమైన వందే





మాతరం గీతం... దేశ సంప్రదాయాలను గుర్తిస్తుందన్నారు. కామారెడ్డి జిల్లా పోలీస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక కార్యక్రమంలో ఆయన పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ.రాజేష్ చంద్ర నేతృత్వంలో సిబ్బందితో వందే మాతరం గీతం ఆలాపన. జిల్లా పోలీస్ కార్యాలయంలో జిల్లా ఎస్పీ ఎం.రాజేష్ చంద్ర నేతృత్వంలో “వందే మాతరం” జాతీయ గీతం 150వ వార్షికోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ వేడుకలు జిల్లా లోని అన్ని పోలీస్ స్టేషన్లు,ఆఫీసుల సిబ్బంది అందరితో కలిసి ఘనంగా నిర్వహించబడ్డా యి.జిల్లా ఎస్పీ ఎం.రాజేష్ చంద్ర మాట్లాడు తూవందే మాతరం గీతం భారతీయుల హృద యాల్లో దేశభక్తిని రగిలించే ఉద్యమ నినాదం అయి, ఈ గీతం స్వాతంత్ర్య పోరాటానికి ప్రేరణగా నిలిచింది. భారత మాత పట్ల భక్తి, త్యాగం మరియు దేశాభిమానానికి ఇది ప్రతీక. ఈ వేడుకలు ప్రతి భారతీయునిలో దేశభక్తి, ఐక్యత మరియు జాతీయ గౌరవాన్ని మరింత బలపరుస్తాయి. జాతీయ గీతం పట్ల గౌరవ భావాన్ని పెంపొందించడంలో, దేశ నిర్మాణంలో ప్రతి ఒక్కరూ తమ బాధ్యతను నిర్వర్తించాలి అని జిల్లా ఎస్పి తెలిపారు. ఈ వేడుకలో జిల్లా ఇన్స్పెక్టర్లు, ఆర్ఐలు, ఎస్ఐలు, ఆర్ఎస్ఐలు, పోలీస్ సిబ్బంది డీపీఓ తదితరులు సిబ్బంది పాల్గొన్నారు.

# ఘనంగా ఐ.ఎఫ్. డబ్ల్యూ. జే. వజ్రోత్సవ వేడుకలు

**- పండ్ల పంపిణి చేసిన టీ డబ్ల్యూ జె ఎఫ్ నాయకులు**

**సూర్య ఇందూర్**

ఇండియన్ ఫెడరేషన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ యూనియన్ 75 వసంతాలు పూర్తి చేసుకున్న సందర్భంలో శుక్రవారం జిల్లా కేంద్రంలో తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ ఆధ్వర్యం లో పండ్ల పంపిణి చేసి వజ్రోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఐ ఎఫ్ డబ్ల్యూ జె జాతీయ కౌన్సిల్ మెంబర్ కుంచం శ్రీనివాస్ , టి డబ్ల్యూ జే ఎఫ్ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు పనుగంటి శ్రీనివాస్, టి డబ్ల్యూ జే ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు కోరి రాకేష్ లు మాట్లాడుతూ ఇండియన్ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ 28 అక్టోబర్ 1950లో ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. దేశవ్యాప్తంగా 30 వేల సభ్యత్వాలను నమోదు చేసుకొని 28 రాష్ట్రాలలో విజయవంతంగా తమ కార్యకలా



పాలను కొనసాగిస్తుందని తెలిపారు. శ్రీలంక, నేపాల్, భూటన్ రాష్ట్రాలలోని సంఘాలతో సంబంధాలను సైతం కొనసాగిస్తూ విజయవంతంగా తమ కార్యకలాపాలను ముందుకు తీసుకు వెళ్లడం జరిగుతుందన్నారు. అనేక జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించుకోవడంతోపాటు, తమ హక్కులను కాపాడుకోవడం కోసం అనేక ఉద్యమాలు చేపట్టినట్లు గుర్తు చేశారు . నేడు తెలంగాణ రాష్ట్రంలో జర్నలిస్టుల సమస్యలు అపరిష్కృతంగా ఉన్నాయని, వాటి సాధన కోసం నిరంతరం ఉద్యమాలు చేయాలని అన్నారు. సమస్యల పరిష్కారం కోసం పోరాటం తప్ప మరో మార్గం లేదని అన్నారు. ముఖ్యంగా ప్రతి ఒక్క జర్నలిస్టుకు ఇండ్లు, ఇళ్ల స్థలాలు ఇవ్వాలని, అదేవిధంగా షరతులు లేకుండా ప్రభుత్వ సంక్షేమ పథకాలను జర్నలిస్టుల కుటుంబాలకు వర్తింపజేయాలని అన్నారు. వర్కింగ్ జర్నలిస్ట్ లకు అక్రిడిటేషన్ విషయంలో గతంలో బి ఆర్ ఎస్ ప్రభుత్వం, నేటి కాంగ్రెస్ ప్రభుత్వం నిర్లక్ష్యం వహిస్తున్నాయని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హెల్త్ కార్డులు పని చేయడం లేదని, చివరికి ఆరోగ్యశ్రీ పథకమే దిక్కు అవుతుందని అన్నారు. జర్నలిస్ట్ ల హక్కుల సాధనకై పోరాటానికి సిద్ధం కావాలని పిలుపునిచ్చారు.

# ఆదర్శ పాఠశాలలో సరస్వతీదేవి, గణేష్ విగ్రహాల ప్రతిష్ఠాపన

**సూర్య, నాగిరెడ్డిపేట్**

మండల కేంద్రంలోని ఆదర్శ పాఠశాలలో శుక్రవారం సరస్వతీదేవి, గణేష్ , విగ్రహాలు వేద పండితుల మంత్రోచ్ఛారణల మధ్య విగ్రహాల ప్రతిష్ఠ కార్యక్రమాన్ని పాఠశాల ప్రధానోపాధ్యాయుడు రాంప్రసాద్, ఆధ్వర్యంలో వైభవంగా నిర్వహించారు. పాఠశాల ఆవరణలో జరిగిన ఈ కార్యక్రమంలో విగ్రహ దాతలు మండలంలోని లింగంపల్లి గ్రామ మాజీ సర్పంచ్ నిరుడి రాజు, వారి తల్లిదండ్రుల జ్ఞాపకార్థంగా సరస్వతి విగ్రహాన్ని విరాళంగా అందించారు. గోపాల్ పేట్ గ్రామానికి చెందిన వంజరి వెంకటేష్ గణేష్ విగ్రహాన్ని విరాళంగా ఇచ్చినట్లు ఆదర్శ పాఠశాల ప్రిన్సిపల్ రాంప్రసాద్ తెలిపారు. ఈ సందర్భంగా విగ్రహ దాతలు మాట్లాడుతూ..విద్యార్థులు విద్యతో పాటు భక్తి భవన పెంపోందిం చుకోవాల



న్నారు. విద్యార్థులు కష్టపడి చదివి భవిష్యత్తులో ఉన్నత స్థాయికి చేరి తల్లిదండ్రులతోపాటు పాఠశాలకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. విద్యార్థులకు మంచి బోధన అందించేందుకు ఉపాధ్యాయులు సైతం తమ వంతు కృషి చేయాలన్నారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయుడు రాంప్రసాద్, విగ్రహ దాతలకు, వీరాళం అందించిన వారికి, శాలువాతో సన్మానించారు, పాఠశాల ఆవరణలో చదువుల తల్లి సరస్వతీదేవి, గణేష్ , విగ్రహాలు ఏర్పాటు చేయడం ఆనందించదగి న విషయమని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సై భార్గవ్ గౌడ్, ఎంపీడీవో లలిత కుమారి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శ్రీధర్ గౌడ్, మాజీ జెడ్పిటిసి మనోహర్ రెడ్డి, దాతలు నిరుడి రాజు, వంజరి వెంకటేష్, నాయకులు సంజీవులు, గడ్డం బాల్రెడ్డి, దివిటి కిష్టయ్య, లక్ష్మణ్ ఠాగూర్, శ్రీనివాస్, జైపాల్ రెడ్డి, గంపల వెంకన్న, కుమార్, ఇమామ్, సురేందర్ గౌడ్, పర్వత్ రావు, జీవరత్నం మధు, రవీందర్ రెడ్డి, పాఠశాల ఉపాధ్యాయుల బృందం తదితరులు పాల్గొన్నారు.

## మండలం లో వందేమాతరం గీతాలపన

**సూర్య వేల్పూర్**

వేల్పూర్ మండలంలోని మహాకవి బంకిం చంద్ర చటర్జీ వందేమాతర గీతాన్ని రచించి 150 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా మండలంలోని అన్ని పంచాయతీ కార్యాలయాల్లో అలాగే గ్రామాల్లో ప్రధాన కూడళ్ల వద్ద వందేమాతర గీతాన్ని ఆలపించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ ప్రతి పౌరుడు లో దేశభక్తి భావాన్ని మరింత పెంపొందించేందుకు భారతదేశ చరిత్రలో వందేమాతర గీతానికి గల ప్రాధాన్యతను చాటి చెప్పేందుకు చేపడుతున్న కార్యక్రమమే వందేమాతరం సామూహిక గీతా పాలన కార్యక్రమం అని అన్నారు .

## వేల్పూర్ లో జాతీయ విద్యార్థి దినోత్సవం

**సూర్య వేల్పూర్**

వేల్పూర్ మండల కేంద్రంలోని జాతీయ విద్యార్థి దినోత్సవాన్ని అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ 19 00 సంవత్స రంలో నవంబర్ 7న అంబేద్కర్ సతార లో రాజావాడ చౌక్ లో ఉన్న ప్రతాప్ సింగ్ ఉన్నత పాఠశాలలో విద్యాబుద్ధులు నేర్చుకున్నారని ఆయన పాఠశాలలో ప్రవేశించిన రోజును జాతీయ విద్యార్థి దినోత్సవం గా జరుపు కోవడం జరుగుతుందని అన్నారు. నేటికి 120 సంవత్సరాలు పూర్తయిందని అన్నారు.

## శ్రీ శారదా శిశు మందిర్ పాఠశాలలో వందే మాతరం

**సూర్య రాజంపేట**

రాజంపేట శ్రీ శారదా శిశు మందిర్ పాఠశాలలో శుక్రవారం వందే మాతరం గీతం పూర్తి 150 సంవత్సరాలు పూర్తైన సందర్భంగా ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు పండరినాథ్ మాట్లాడుతూ, “వందే మాతరం గీతం దేశభక్తి యొక్క ప్రతీక. దాని రచయిత శ్రీ బంకిమ్ చంద్ర చటర్జీ గారి కృషి భారత జాతీయోద్యమ చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోతుంది” అన్నారు. అనంతరం ఉపాధ్యాయులు, విద్యార్థులు ఏక కంఠంతో వందే మాతరం గీతాన్ని ఆలపించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు ప్రభాకర్, సుస్మిత, స్వప్న, నవ్య, సమీరా, రేణుక, స్నేహిత, సుమలత, సౌజన్య, మానస పాల్గొన్నారు. ఈ వేడుక పాఠశాల ప్రాంగణంలో దేశభక్తి వాతావరణాన్ని నింపింది.

## పల్లెలకు పాకిన నత్తలు ఆందోళనలో రైతులు

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**

ఆఫ్రికన్ నత్తలు తెలంగాణ పల్లెల కు కూడా పాకాయి హైదరాబాద్ మిలిటరీ క్యాంపస్లో దర్శనమిచ్చిన ఆఫ్రికా నత్తలు కామారెడ్డి జిల్లా మాచారెడ్డి మండలంలోని పలు గ్రామాలలో పల్లెలకు కూడా విస్తరించాయి. కామారెడ్డి జిల్లా మాచా రెడ్డి మండలంలోని పలు గ్రామాలలోవాటి వల్ల జరిగే నష్టాన్ని మాధ్యమాల ద్వారా తెలుసుకున్న గ్రామీణలు భయాందోళనలు గురవుతు న్నారు. పంటలు పీల్చి పిప్పి చేయడమే కాకుండా వట వృక్షాలు వీటి భారీ నుండి తప్పించుకోవని తెలుసుకున్న రైతులు ఆందోళన వ్యక్తం చేశారు. తాజాగా మాచారెడ్డి మండలంలోని పలు పల్లెల్లలో ఆయా గ్రామాలలో దర్శనమిచ్చా యని ఆయా గ్రామాలలో రైతులు ఆందోళన వ్యక్తం చేశారు. దీనిపై ప్రభుత్వం ఇప్పటికైనా పులి చర్యలు తీసుకోవాలని వారు కోరుతున్నారు.

## ఇందిరమ్మ హౌసింగ్ మార్కౌట్ల పంపిణీ

**సూర్య రాజంపేట**

రాజంపేట మండలంలోని నడిమి తండా, ఎస్.ఎస్. తండా, కొండా పూర్, రాజంపేట గ్రామాల్లో శుక్రవారం ఇందిరమ్మ హౌసింగ్ లబ్ధిదారులకు మార్కౌట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీ ఓ బాలకృష్ణ ప్రధాన అతిథిగా పాల్గొన్నారు. ఇందిరమ్మ కమిటీ సభ్యుడు సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ, లబ్ధిదారులు త్వరగా ఇళ్లు నిర్మిం చుకొని ప్రభుత్వ సంక్షేమాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా లబ్ధిదారులు ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలిపారు.

## సోయా కొనుగోలు కేంద్రం ప్రారంభం

**సూర్య రెంజల్**

రైతులు పండించిన పంటను ప్రభు త్వం ఏర్పాటు చేసినటువంటి సో యా కొనుగోలు కేంద్రాల్లో విక్రయి ంచుకోవాలని సొసైటీ ప్రత్యేక అధికారి అశోక్ కుమార్ సూచిం చారు. శుక్రవారం రెంజల్ మండ లంలోని నీల ప్రాథమిక సహకార సొసైటీ ఆధ్వర్యంలో సోయా కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించా రు. రైతులు పండించినటువంటి సోయ పంటను 12 తేమశాతం ఉండేలా చూసుకొని, ప్రభుత్వం ఏర్పాటు చేసినటువంటి సోయా కొనుగోలు కేంద్రం లో ప్రభుత్వం అందిస్తున్న మద్దతు ధర 5328 రూపాయల విక్రయించుకో వాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం రైతుల సంక్షేమం కోసం కొనుగోలు కేంద్రాల ను ఏర్పాటు చేసి వరి, సోయ పంటలను కొనుగోలు చేయడం జరుగుతుం దని ఆయన తెలిపారు. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమంలో సొసైటీ చైర్మన్ ఇమ్రాన్ బేగ్, కిసాన్ సెల్ జిల్లా ఉపాధ్యక్షుడు ఎమ్ ఎల్ రాజు, సొసైటీ కార్యదర్శి రాందాస్, మాజీ ఉపసర్పంచ్ యోగేష్, కాంగ్రెస్ నాయకులు గంగా కృష్ణ, సాయిలు, సిరాజ్, సొసైటీ సిబ్బంది శంకర్, అర్బాస్, అధికారులు, రైతులు తదితరులు ఉన్నారు.

## మహాసభను విజయవంతం చేయండి

**- జిల్లా ప్రధాన కార్యదర్శి గంగాధర్**

**సూర్య- నవీపేట్**

జిల్లా కేంద్రంలో ఈనెల 25న నిర్వహించే కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం మహాసభలను విజయవంతం చేయాలని కెవిపిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి కొండ గంగాధర్ శుక్రవారం పత్రిక సమావేశంలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆత్మగౌరవం, సమానత్వం, కుల వివక్ష నిర్మూలన అనే అంశాలపై పోరాడేందుకు 1998 అక్టోబరు 2వ తేదీన కెవిపిఎస్ ఏర్పాటు జరిగి 28 సంవత్సరాల సుదీర్ఘ ఉద్యమ ప్రస్థానంలో ఎన్నో పోరా టాలను విజయవంతంగా నిర్వహించిందని అన్నారు. దళిత, గిరిజనుల కోసం దామాషా ప్రకారం నిధుల కేటాయింపు జరగాలని 2004 నుండి 2013 వరకు సుదీర్ఘ పోరాటాల అనంతరం ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్ చట్టాన్ని, కుల వివక్షను నిర్మూలించేందుకు ఎస్సి కమిషన్ ను ఏర్పాటు చేసేలా చేసిందని అన్నారు. వసతి గృహాల్లో విద్యార్థుల సౌకర్యార్థం వసతుల కల్పన మరియు దళితులకు 200 యూనిట్ల ఉచిత విద్యుత్తు, కులాంతర వివాహా లకు ప్రత్యేక రక్షణ చట్టం మరియు ప్రోత్సాహకాలను కెవిపిఎస్ సాధించి ందని గుర్తు చేశారు. అలాగే విడీసీలకు వ్యతిరేకంగా పోరాడుతూ ఎన్నో విజయాలు సాధించిందని అన్నారు. అటువంటి కెవిపిఎస్ బలోపేతానికి మహాసభలను విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో కెవిపిఎస్ మండల కన్వీనర్ గౌతమ్ పాల్గొన్నారు.

# భిక్నూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో జాతీయ రహదారి టోల్‌ప్లాజా వద్ద స్పెషల్ డ్రైవ్

**- 1,139 వాహనాల తనిఖీ - డ్రైవర్ మద్యం సేవించి డ్రైవ్ - బస్సు సీజ్, 45 మంది ప్రయాణికులు సురక్షితంగా తరలింపు**

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**

మద్యం సేవించి డ్రైవింగ్ చేసిన 27 మందిపై కేసులు నమోదు – ప్రజల భద్రత కోసం కఠిన చర్యలు తీసుకోనున్నట్లు జిల్లా ఎస్పీ రాజేష్ చంద్ర ఒక ప్రకటనలో తెలిపారు.మద్యం సేవించి డ్రైవ్ చేయవద్దు – మీ నిర్లక్ష్యం మీ ప్రాణాలకే కాదు, ఇతరులకూ ప్రమాదం అని ఆయన అన్నారు.మద్యం సేవించి వాహనం నడపితే కఠిన చర్యలు తప్పవు అని జిల్లా ఎస్పీ అన్నారు. జిల్లా ఎస్పీ రాజేష్ చంద్ర ఆదేశాల మేరకు బిక్నూర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని NH-44 జాతీయ రహదారిపై ఉన్న టోల్‌ప్లాజా వద్ద నిన్న రాత్రి స్పెషల్ డ్రైవ్ నిర్వహించడం జరిగింది. ఈ ప్రత్యేక తనిఖీల్లో వచ్చిపోయే ఆర్టీసీ, ప్రైవేట్






ట్రావెల్స్ బస్సులు, లారీలు, డీసీఎంలు, కార్లు వంటి వాహనాలను చెక్ చేశారు. ఇలా మొత్తం 1,139 వాహనాలను తనిఖీ చేయగా 27 మంది డ్రైవర్స్ మద్యం సేవించి డ్రైవింగ్ చేస్తున్నట్లు గుర్తించి వారిపై కేసులు నమోదు చేయడం జరిగింది.ముఖ్యముగా ఈ తనిఖీలలో బస్సులో 45 మంది ప్రయాణికులు ఉన్న సమయంలో డ్రైవర్ మద్యం సేవించి బస్సు నడుపుతున్నట్లు గుర్తించారు. వెంటనే ఆ డ్రైవర్‌ను వాహనం నుంచి దించి, ప్రయాణికులను సురక్షితంగా వేరే బస్సులో తరలించి, అనంతరం ఆ బస్సును సీజ్ చేసి, డ్రైవర్‌పై చట్టపరమైన చర్యలు తీసుకున్నారు. ఈ స్పెషల్ డ్రైవ్‌ను బిక్నూర్ సీఐ సంపత్ ఆధ్వర్యంలో 8 బృందాలు సమర్థవంతంగా నిర్వహించాయి. డ్రైవ్‌లో పాల్గొన్న సిబ్బంది వాహనాలను శ్రద్ధగా తనిఖీ చేసి ప్రజల భద్రత కోరుతూ విధులు నిర్వహిస్తూ మద్యం సేవించిన వారిపై కఠిన చర్యలు తీసుకోవడం జరిగింది. జిల్లా ఎస్పీ రాజేష్ చంద్ర, మాట్లాడుతూ: మద్యం సేవించి వాహనం నడపడం చట్టరీత్య నేరం మాత్రమే కాదు ు అది ప్రాణాలతో చేసే ప్రమాదకర ఆట. డ్రంక్ అండ్ డ్రైవ్ చేసిన ప్రతి ఒక్కరిపై కఠిన చర్యలు తీసుకుంటాం. వాహనాలు నడిపే డ్రైవర్లు, ఆర్టీసీ మరియు ప్రైవేట్ ట్రావెల్స్ డ్రైవర్లు, ట్రక్కులు, లారీలు, కార్లు నడిపేవారు ఎట్టి పరిస్థితుల్లోనూ మద్యం సేవించి డ్రైవ్ చేయరాదు. మీ నిర్లక్ష్యం మీ ప్రాణాలను మాత్రమే కాదు, ఇతరుల ప్రాణాలను కూడా ప్రమాదంలో పడేస్తుంది. ట్రాఫిక్ నియమాలు పాటించండి – మద్యం సేవించి వాహనం నడపవద్దు. మీ సురక్షిత గమ్యం – మా లక్ష్యం, జిల్లా లక్ష్యం.ప్రజల ప్రాణ భద్రత కోసం ఇలాంటి స్పెషల్ డ్రైవ్‌లు నిరంతరంగా కొనసాగుతయని జిల్లా ఎస్పి రాజేష్ చంద్ర తెలిపారు.

# రైతులను ఆదుకోండి కలెక్టర్ ను అభ్యర్థించిన మాజీ జెడ్పీటిసిలు

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**

వరి మొక్కజొన్న రైతులను ఆదుకో వాల ని ఇన్చార్జి కలెక్టర్ ను కలిసి నా మాజీ జెడ్పిటిసిలు వినతిపత్రం సమర్పించారు. కామారెడ్డి జిల్లా ఎల్లారెడ్డి నియోజకవర్గంలోని వరిధాన్యం కొను గోలు అక్రమాల చోటు చేసుకుంటున్నాయని వెంటనే అరికట్టాలని జిల్లా ఇన్చార్జి కలెక్టర్ విక్టరీని శుక్రవారం మాజీ జెడ్పిటిసిలు సదాశివ్ నగర్ మాజీ జెడ్పిటిసి పడి గెల రాజేశ్వరరావు, నాగిరెడ్డిపేట్ మాజీ జెడ్పిటిసి మనోహర్ రెడ్డి కలిసి వినతిపత్రం అందజేశారు. అలాగే మార్క్ పేడ్ ద్వారా కొనుగోలు చేస్తామని ప్రభుత్వం ప్రకటించిన ఇంతవరకు ఎక్కడ కూడా కాంటాలు చేయడం లేదని వెంటనే వారి ద్వారా ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల ద్వారా కాంటాలు



చేసే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. నియోజకవర్గంలోని ఎనిమిది మండలాల్లో వరి కొనుగోలు కేంద్రాల్లో తేమశాతం 16% రాగా అదే రైస్ మిల్లులవద్దకు వెళ్లగానే 19 శాతం ఉందని ప్రతి లారీకి రైతుల వద్ద నుండి 8 నుంచి 10కింటల వడ్లను రైస్ మిల్లర్లు కట్ చేస్తున్నారని వారు కలెక్టర్ దృష్టికి తెచ్చారు. కొనుగోలు సెంటర్లో ఉన్న తేమశాతం మిషన్ రైస్ మిల్లర్ వద్ద ఉన్న తేమ శాతం మిషన్ అధికారులు పరిశీలించాలని వారు విజ్ఞప్తి చేశారు. సదాశివ నగర్ మండలం పద్మాజివాడి సింగిల్ విండో పరిధిలో భూంపల్లి గ్రామంలో మొక్కజొన్న కొనుగోలు కేంద్రాన్ని ఆర్భాటంగా ప్రారంభించినప్పటికీ ఇంతవరకు చేయడం లేదని కలెక్టర్ దృష్టికి తెచ్చారు.ప్రతి రైతు కు ప్రభుత్వం ద్వారా తర్పలిన్లు ఇవ్వాలని కోరారు.ఈ సమస్యపై తాను ఎఫ్ సి ఐ మరియు మార్క్ పేడ్ అధికారులతో మాట్లాడి సమస్యను పరిష్కరిస్తానని కలెక్టర్ హామీ ఇచ్చారు కలెక్టర్ ను కలిసిన వారిలో నాగిరెడ్డిపేట సదాశివ నగర్ మాజీ జెడ్పిటిసిలు మనోహర్ రెడ్డి పడిగెల రాజేశ్వర రావు గాంధారి మండల టిఆర్ఎస్ అధ్యక్షుడు వజీర్ శివాజీ రావు ఉన్నారు.

## పెళ్లికి హాజరైన మాజీ మున్సిపల్ చైర్మన్

**సూర్య ఎల్లారెడ్డి**

ఎల్లారెడ్డి అగ్నిమాపక శాఖ అధికారి పాండ్రే వినోద్ కుమార్ రాజ్యలక్ష్మి దంపతుల కుమారుడైన పాండ్రే వంశీ, సాయి కృప వివాహ వేడుకలు శుక్రవారం కరీంనగర్ జిల్లా రేకుర్తి లో వున్న రాజశ్రీ కన్వెన్షన్ హాల్ లో ఘనంగా జరిగాయి ఈ వివాహ వేడుకల్లో ఎల్లారెడ్డి మున్సిపల్ మాజీ చైర్మన్ పద్మ శ్రీకాంత్, తో పాటు ఎల్లారెడ్డి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కురుమ సాయిబాబా ,తో పాటు ఎల్లారెడ్డి కి చెందిన పలు పార్టీలకు చెందిన నాయకులు , వ్యాపారవేత్తలు, ఎల్లారెడ్డి జర్నలిస్టులు, రాజ్ కుమార్, సిద్దు గౌడ్, కొండం గారి రాములు, తో పాటు పలువురు పెద్దలు పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించి, వారికి సుఖసంతోషాలతో కూడిన దాంపత్య జీవితం కలగాలని ఆకాంక్షించారు.

## ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంలో వేగం పెంచాలి

**సూర్య,లింగంపేట్**

ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాల్లో వేగం పెంచాలని ఎంపీఓ మలహరి లబ్ధిదారులకు సూచించారు. అయన శుక్రవారం లింగంపేట్ మండలం లోని ముస్తాపూర్, లింగంపల్లి ఖుర్దు గ్రామాలను హౌసింగ్ ఏఈ సృజన్ కుమార్ తో కలిసి సందర్శించి ఇందిరమ్మ ఇండ్లను పరిశీలించారు. ఇందిరమ్మ ఇండ్లను త్వరతిగతిన నిర్మించుకుంటే మీ అకౌంట్లో స్టేజీల ప్రకారం డబ్బులు త్వరగా పడతా యన్నారు.గ్రామంలో త్రాగునీటి సరఫరా పైపులు లీకేజీ కావడంతో మరమ్మ తులు దగ్గరుండి చేయించారు.వీరి వెంట సంబంధిత కార్యదర్శులు, ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు ఉన్నారు.

## ఇందిరమ్మ ఇండ్లపై ఫోకస్ పెట్టాలి

**సూర్య,లింగంపేట్**

ఇందిరమ్మ ఇండ్లు మంజూరైన లబ్ధిదారులు ఇండ్లు కట్టుకునేలా అవగాహన కల్పించాలని ఎంపీడీ వో నరేష్ పంచాయతీ కార్యద ర్శులకు సూచించారు.

## వందేమాతర గీతానికి 150 ఏళ్లు

**- బాన్సువాడలో ఘనంగా కార్యక్రమం**

**సూర్య బాన్సువాడ రూరల్**

వందేమాతర గీతం రూపొందించి 150 సంవత్సరాలు పూర్తి అయిన సందర్భంగా, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ఆదేశాల మేరకు బాన్సువాడ సబ్ కలెక్టర్ కార్యాలయ ఆవరణలో గురువారం ఘనంగా కార్యక్రమం నిర్వహించారు.సబ్ కలెక్టర్ కిరణ్మయి ఆధ్వర్యంలో సబ్ కలెక్టర్ కార్యాలయ సిబ్బంది,తహసిల్దార్ కార్యాలయ సిబ్బంది,మున్సిపల్ కార్యాలయ సిబ్బంది కలిసి దేశభక్తి గీతం వందేమాతరం ను ఏకస్వరంతో ఆలపించారు.కార్యక్రమంలో సబ్ కలెక్టర్ కిరణ్మయి, తాసిల్దార్ వరప్రసాద్,మున్సిపల్ కమిషనర్ శ్రీహరి రాజు, తదితరఅధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన టిపిసిసి జనరల్ సెక్రెటరీ గడ్డం చంద్రశేఖర్ రెడ్డి

**సూర్య కామారెడ్డి టౌన్**

పట్టణంలోని శుభం గార్డెన్ లో జరిగినటువంటి మాడుగుల లక్ష్మి రాజం కుమార్తె హారిక యాదవ్ ౹వినయ్ కుమార్ యాదవ్ వివా హానికి విచ్చేసి నూతన వధూవరు లను అక్షింతలు వేసి ఆశీర్వదించి, నూతన వధూవరులకు శుభాకా ంక్షలు తెలియజేశారు, ఈ కార్యక్రమంలో గడ్డం చంద్రశేఖర్ రెడ్డి తో పాటు పంపరి శ్రీనివాస్ , చాట్లవంశీ, జూలూ రు సుధాకర్ , శ్రీనివాస్ రెడ్డి ,భూపతి , గంగాధర్, రాములు ,రవి ,రాజేశ్వర్ రెడ్డి పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలను పరిశీలించిన ఎంపీడీవో శ్రీనిధి

**సూర్య,బీర్కూర్**

బీర్కూర్ మండల కేంద్రములోని తిమ్మాపూర్, వీరపూర్ గ్రామాల లోని ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలను ఎంపీడీవో శ్రీనిధి పరిశీలించారు.

## ఐడీఓసీ లో "వందేమాతరం" సామూహిక గేయాలాపన

**సూర్య నిజామాబాద్,జిల్లా ప్రతినిధి**



"వందే మాతరం"లి జాతీయ గేయాన్ని మహాకవి శ్రీ బంకిమ్ చంద్ర ఛటర్జీ రచించి 150 సంవ త్సరాలు పూర్తవుతున్న సందర్భాన్ని పురస్కరించుకుని ప్రభుత్వ ఆదేశాల మేరకు శుక్రవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం (కలెక్టరేట్) లో వందేమాతరం గేయాన్ని సామూహికంగా ఆలపించారు. కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి ఆధ్వర్యంలో అన్ని శాఖలకు చెందిన అధికారులు, సిబ్బంది అందరూ స్వచ్ఛందంగా పాల్గొని దేశభక్తి భావాన్ని చాటారు. వందేమాతరం గేయం ప్రతి పౌరుడిలో దేశభక్తి భావాన్ని పెంపొం దిస్తుం దని, దేశ చరిత్రలో ఈ గేయం విశేష ప్రాధాన్యత కలిగి ఉందన్నారు. సామూహిక గేయాలాపనలో అదనపు కలెక్టర్లు అంకిత్, కిరణ్ కుమార్, ట్రైనీ కలెక్టర్ కరోలిన్ చింగ్తియాన్ మావీ, కలెక్టరేట్ ఏ.ఓ ప్రశాంత్, అన్ని శాఖల జిల్లా అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## స్వాతంత్ర్య పోరాటంలో ఉత్సాహం నింపిన గేయం వందేమాతరం

**- వందేమాతర గేయం రచించి 150 ఏళ్ల పూర్తయిన సందర్భముగా అర్వింద్**

**సూర్య నిజామాబాద్ జిల్లా ప్రతినిధి**



బ్రిటిష్ పాలనకు వ్యతిరేకంగా స్వాతంత్ర్య పోరాటంలో ఉత్సాహం నింపిన గేయంగా వందేమాతరం చరిత్రలో నిలిచిపోయిందని నిజామాబాద్ పార్లమెంట్ సభ్యులు అర్వింద్ ధర్మపురి అన్నారు. వందేమాతరం గేయం రచించి 150 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా నిజామాబాద్ నగరంలోని RBVRR పాఠశాలలో ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ,భారత ప్రభుత్వం 150 చోట్ల ఈ కార్యక్రమాన్ని పండగ లా చేయాలని నిర్ణయించిందని అన్నారు.150 వ సంవత్సరాన్ని ఇలా జరుపుకోవడం సంతోషంగా ఉందన్నారు ఈ సందర్భంగా విద్యార్థులతో కలిసి సామూహికంగా వందేమాతర గీతాలాపన చేశారు. ఈనెల 26 వరకు వివిధ కార్యక్రమాలు కొనసాగుతాయని అన్నారు.అనంతరం నాయ కులు, విద్యార్థులతో కలిసి స్వదేశీ ప్రతిజ్ఞ చేశారు.ఈ కార్యక్రమంలో ఆర్మూర్ శాసనసభ్యులు పైడి రాకేష్ రెడ్డి,భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యదర్శి గోపిడి స్రవంతి రెడ్డి,జిల్లా అధ్యక్షుడు దినేష్ కులాచారి,RBVRR సొసైటీ చైర్మన్,అధ్యక్ష కార్యదర్శులు అధ్యక్ష కార్యదర్శులు అధ్యాపకులు విద్యార్థులు పెద్ద సంఖ్యలో అధ్యాపకులు, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## జ్యోతిబాపూలే పాఠశాలను తనిఖీ చేసిన కలెక్టర్

**సూర్య నిజామాబాద్ జిల్లా ప్రతినిధి**



డిచ్పల్లి మండలం రాంపూర్ గ్రామ ంలో గల మహాత్మా జ్యోతిబాపూలే బీసీ బాలుర గురుకుల పాఠశాలను కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ చేశా రు. స్టోర్ రూమ్, కిచెన్, డైనింగ్ హాల్ తదితర వాటిని పరిశీలించారు. స్టోర్ రూమ్ లో నిల్వ ఉంచిన సన్నబియ్యం, కోడి గుడ్లు, ఇతర సరుకుల నాణ్యతను, విద్యార్థుల కోసం వండిన మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించి నిర్వాహకులకు సూచనలు చేశారు. మెనూ ప్రకారం భోజనం అందించాలని, ఆహార పదార్థాలను భద్రపరిచే విషయంలో అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని, పరిశుభ్రమైన వాతావరణంలో భోజనం తయారు చేసేలా చూడాలన్నారు. భోజనం వండడానికి ముందే ఆహార పదార్థాల నాణ్యతను క్షుణ్ణంగా పరిశీలించాలని, కాలం చెల్లిన పదార్థాలు వినియోగించకూడదని సూచించారు. నాసిరకమైన బియ్యం, నూనె, ఇతర సరుకులు సరఫరా జరిగితే వెంటనే అధికారుల దృష్టికి తేవాలని, వాటి స్థానంలో నాణ్యమైన సరుకులను సమకూర్చేలా చర్యలు తీసుకుంటారని తెలిపారు. నిర్లక్ష్యానికి తావివ్వకుండా, మెనూ ప్రకారం విద్యార్థులకు పౌష్టికాహారం అందించాలని సూచించారు. కలెక్టర్ వెంట తహసిల్దార్ సతీష్, పాఠశాల ప్రిన్సిపాల్ నరేందర్, స్థానిక అధికారులు ఉన్నారు.